

భారత్‌కు చమురు సరఫరాలో ఎలాంటి ఆటంకం రానివ్వం


# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక




ఏపీలో పొదుపు చర్యలపై రెండు రోజుల్లో ప్రకటన ఇస్తాం


పచురణ: కర్నూలు,ఆంధ్రప్రదేశ్ సంపుటి : 04 సంచిక : 77 ఎడిటర్ : ఎం ఈశ్వరయ్య పేజిలు : 08, గురువారం 14-05-2026 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,


## 'మేడ్ ఇన్ ఆంధ్ర మేడ్ ఫర్ ఇండియా మేడ్ ఫర్ ది వరల్డ్'

ఇదే మా ధ్యేయం: నారా లోకేష్



- ★రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాల కల్పనలో ఎంఎస్ఎంఈలదే కీలక పాత్ర
- ★23 నెలల్లో రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులు, 24 లక్షల ఉద్యోగాలకు ఒప్పందాలు
- ★వచ్చే మూడు నెలల్లో 100 ఏపీ కంపెనీలు ఎన్ఎస్ఈలో లిస్ట్ కావాలని లక్ష్యం
- ★'ఒకే రాజధాని–అభివృద్ధి వికేంద్రీకరణ' నినాదంతో 22 క్లస్టర్ల ఏర్పాటు
- ★'మేడ్ ఇన్ ఆంధ్ర -- మేడ్ ఫర్ ఇండియా -- మేడ్ ఫర్ ది వరల్డ్' ప్రభుత్వ ధ్యేయం

ఆంధ్రప్రదేశ్‌లో 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని, ఈ బృహత్కార్యంలో సూక్ష్మ, చిన్న, - మిగతా 2 లో

# సైబర్ నేరాలపై చంద్రబాబు ఉక్కుపాదం

కట్టడికి ప్రత్యేక యాక్షన్ ప్లాన్

- ఏపీలో సైబర్, ఆర్థిక నేరాలపై సీఎం చంద్రబాబు ఉన్నత స్థాయి సమీక్ష
- రాష్ట్రవ్యాప్తంగా బాధితులు రూ. 652 కోట్లు నష్టపోయారని వెల్లడిఓ
- రూ. 116 కోట్లను కాపాడగలిగిన సీఐడీ, బ్యాంకింగ్ వ్యవస్థ
- సైబర్ నేరాల కట్టడికి పటిష్టమైన యాక్షన్ ప్లాన్ రూపొందించాలని ఆదేశం
- విజయవాడ, విశాఖ, తిరుపతిలలో ఇప్పటికే సైబర్ పోలీస్ స్టేషన్ల ఏర్పాటు



2లో

రాష్ట్రంలో పెరిగిపోతున్న సైబర్, ఆర్థిక నేరాల నియంత్రణపై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఈ నేరాల కట్టడికి పటిష్ఠమైన యాక్షన్ ప్లాన్ రూపొందించడమే

## కౌన్సిల్ తీరుపై విమర్శలు

ఫిల్మ్ ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ కు నట్టికుమార్ రాజీనామా..



- నిర్మాతలు, ఎగ్జిబిటర్ల మధ్య పర్సంటేజీ విధానం అమలులో కౌన్సిల్ విఫలమయిందన్న నట్టికుమార్
- దీనివల్ల చిన్న, మధ్యతరగతి నిర్మాతలు నష్టపోతున్నారని ఆవేదన
- ఆడిటింగ్, ఆర్థిక నిర్వహణలో జవాబుదారీతనం లోపించిందని విమర్శ

తెలంగాణ ఫిల్మ్ ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ జాయింట్ సెక్రటరీ పదవికి నిర్మాత నట్టి కుమార్ రాజీనామా చేశారు. కేవలం పదవిని వదులుకోవడమే కాకుండా, - మిగతా 2 లో

## ఆయన్ను చూసి నేర్చుకోండి

ప్రధాని మోదీని ఆకాశానికెత్తేసిన నార్వే దినపత్రిక



- ప్రధాని మోదీపై ప్రశంసలు కురిపించిన నార్వే ప్రముఖ వార్తాపత్రిక
- ప్రపంచంలోనే అత్యంత ప్రజాదరణ ఉన్న నేతగా మోదీని అభివర్ణన
- మోదీని చూసి నార్డిక్ దేశాల ప్రధానులు నేర్చుకోవాలని సూచన
- భారత్ ఆర్థిక, హరిత వృద్ధి విధానాలను కొనియాడిన కథనం
- మోదీకి 70 శాతం ప్రజామోదం ఉందని, యూరప్ నేతలకు ఇది జరగని పని అని వ్యాఖ్య

భారత ప్రధాని నరేంద్ర మోదీపై నార్వేకు చెందిన ప్రముఖ ఆర్థిక దినపత్రిక 'డాగెన్స్ నారింగ్స్‌లివ్' (డీఎన్) ప్రశంసల వర్షం కురిపించింది. మోదీని "ప్రపంచంలోనే అత్యంత ప్రజాదరణ - మిగతా 2 లో

# వివాదంతో వెనక్కి తగ్గిన విజయ్ సర్కార్

జ్యోతిష్యుడి నియామకం రద్దు

- తమిళనాడు సీఎం విజయ్ ఓఎస్డీగా జ్యోతిష్కుడి నియామకం
- నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకించిన మిత్రపక్షాలు, ప్రతిపక్షాలు
- భారీ విమర్శల నేపథ్యంలో నియామకాన్ని రద్దు చేసిన ప్రభుత్వం
- గతంలో జయలలితకు కూడా సలహాదారుగా పనిచేసిన జ్యోతిష్కుడు రాధన్ పండిట్ వెత్రివేల్
- విశ్వాస పరీక్ష గెలిచిన వెంటనే కొత్త ప్రభుత్వానికి తొలి సవాలు





2లో

తమిళనాడులో కొత్తగా కొలువుదీరిన ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం (టీవీకే) ప్రభుత్వం, అధికారంలోకి వచ్చిన తొలిరోజే తీవ్ర వివాదంలో చిక్కుకుంది.

## గురుగ్రామ్ ఆసుపత్రికి సోనియా గాంధీ

ఆ వార్తల్లో నిజం లేదన్న కాంగ్రెస్



- గురుగ్రామ్‌లోని ఆసుపత్రిలో సోనియా గాంధీకి వైద్య పరీక్షలు
- ఇవి సాధారణ చెకప్ మాత్రమేనని స్పష్టం చేసిన కాంగ్రెస్
- పరీక్షల అనంతరం ఆమె తిరిగి ఇంటికి చేరుకున్నారని వెల్లడి
- చిన్నపాటి సర్జరీ వార్తల్లో నిజం లేదని తెలిపిన పార్టీ

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు సోనియా గాంధీ ఇవాళ అస్వస్థతకు గురయ్యారంటూ వచ్చిన - మిగతా 2 లో

## అమెరికా 51వ రాష్ట్రంగా వెనెజువెలా ట్రంప్ పోస్టుతో దుమారం

- ట్రంప్ పోస్టును ఖండించిన వెనెజువెలా తాత్కాలిక అధ్యక్షుడు డెల్సీ రోడ్రిగ్జ్
- ఎయిర్ ఫోర్స్ వన్ విమానంలో మార్కో రుబియో ప్రయాణిస్తున్నట్లు పోస్టు
- చైనా అధ్యక్షుడితో సమావేశానికి ముందు పోస్టుపై చర్చ



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మంగళవారం వెనెజువెలాను అమెరికాలోని 51వ రాష్ట్రంగా పేర్కొంటూ ఒక గ్రాఫిక్ ఫొటోను సామాజిక మాధ్యమంలో పంచుకున్నారు. ఈ పోస్టు తీవ్ర దుమారం రేపింది. ట్రంప్ పోస్టును వెనెజువెలా తాత్కాలిక అధ్యక్షుడు డెల్సీ రోడ్రిగ్జ్ తీవ్రంగా ఖండించారు. - మిగతా 2 లో

## పెట్రోల్, డీజిల్ ధరల పెంపు తప్పదా?

ఆర్‌బీఐ గవర్నర్ ఏమన్నారంటే..!

- ★పశ్చిమాసియాలో యుద్ధం కొనసాగితే ఇంధన ధరల పెంపు తప్పదన్న ఆర్‌బీఐ గవర్నర్
- ★ముడి చమురు ధరల పెరుగుదలతో ద్రవ్యోల్బణంపై ఆర్‌బీఐ ఆందోళన
- ★ప్రభుత్వ రంగ చమురు సంస్థలకు రోజుకు రూ.1000 కోట్ల నష్టాలు
- ★ధరల పెంపు కాలక్రమేణా జరగవచ్చన్న సంజయ్ మల్హోత్రా
- ★దేశంలో పెట్రోల్, డీజిల్, ఎల్పీజీ నిల్వలు సరిపడా ఉన్నాయన్న కేంద్ర మంత్రి



పశ్చిమాసియాలో కొనసాగుతున్న సంక్షోభం కారణంగా అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు విపరీతంగా పెరుగుతున్నాయని, ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే భారత్‌లో పెట్రోల్, డీజిల్ ధరలను పెంచక తప్పదని ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా స్పష్టం చేశారు. ఇరాన్ యుద్ధం వల్ల - మిగతా 2 లో

## బండి సంజయ్ కుమారుడు దేశం దాటి పోకుండా లుకౌట్ నోటీసులు జారీ చేయాలి



- ⌘కుమారుడి నేరం రుజువైతే బండి సంజయ్ పదవికి రాజీనామా చేయాలన్న కవిత
- ⌘మోదీతో బండి సంజయ్ వేదికను పంచుకోవడం తప్పుడు సంకేతాలు పంపిందని వ్యాఖ్య
- ⌘తెలంగాణలో రాజకీయ శూన్యతను భర్తీ చేసేందుకే తమ పార్టీ పుట్టిందన్న కవిత

కేంద్ర మంత్రి బండి సంజయ్ కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకుని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కవిత విమర్శనాస్త్రాలు సంధించారు. పోక్సో కేసులో ఉన్న బండి సంజయ్ కుమారుడు - మిగతా 2 లో

## నా కుమారుడ్ని నేరస్తుడిగా చూపే ప్రయత్నం చేస్తున్నారు



- తన కొడుకు తప్పు చేయలేదని చెబుతున్నాడన్న బండి సంజయ్
- చట్టాన్ని, న్యాయాన్ని గౌరవిస్తానని స్పష్టం చేసిన సంజయ్
- రాజకీయ కారణాలతోనే తన కుటుంబాన్ని రోడ్డు మీదకు లాగుతున్నారని ఆరోపణ

తన కుమారుడు బండి సాయి భగీరథ్‌పై నమోదైన పోక్సో కేసుపై కేంద్ర హోంశాఖ సహాయ - మిగతా 2 లో

# తెలంగాణలో ఉబెర్ భారీ విస్తరణ

- సీఎం రేవంత్‌తో సీఈవో భేటీలో కీలక చర్చలు
- సీఎం రేవంత్ రెడ్డితో ఉబెర్ సీఈవో దారా ఖోస్రోషాహి భేటీ
- హైదరాబాద్‌లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ విస్తరణకు ఉబెర్ నిర్ణయం
- పార్కింగ్ రంగంలోకి రావాలని ఉబెర్‌కు సీఎం రేవంత్ సూచన
- భారత్ ఫ్యూచర్ సిటీలో కార్పొరేట్ ఆఫీస్ ఏర్పాటుపై ఉబెర్ ఆసక్తి



2లో

ప్రముఖ క్యాబ్ సేవల సంస్థ ఉబెర్ తెలంగాణలో తమ కార్యకలాపాలను భారీగా విస్తరించేందుకు ప్రణాళికలు రచిస్తోంది. ఈ మేరకు ఉబెర్ సీఈవో దారా ఖోస్రోషాహి నేతృత్వంలోని ప్రతినిధి బృందం బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశమైంది. హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లో ఉన్న సీఎం నివాసంలో జరిగిన ఈ భేటీలో రాష్ట్రంలో కంపెనీ విస్తరణ, నగరాల్లో పార్కింగ్ సమస్యలు, రాబోయే భారత్ ఫ్యూచర్ సిటీలో అవకాశాలపై కీలక చర్చలు జరిపారు. హైదరాబాద్‌లో తమ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (సీఓఈ)ను విస్తరిస్తున్నట్లు ఈ సందర్భంగా సీఎంకు దారా ఖోస్రోషాహి తెలిపారు. అమెరికా వెలుపల ఏర్పాటు చేసిన మొట్టమొదటి సీఓఈ

# తెలంగాణలో ఉబెర్ భారీ విస్తరణ..



మొదటిపేజీ తరువాయి - ఇదేనని, ప్రస్తుతం ఇక్కడ 600 మంది ఇంజనీర్లు పనిచేస్తున్నారని, భవిష్యత్తులో దీనిని మరింతగా పెంచనున్నామని వివరించారు. ఈ సందర్భంగా నగరాల్లో, ముఖ్యంగా మెట్రో స్టేషన్ల వద్ద ఎదురవుతున్న పార్కింగ్ ఇబ్బందులను సీఎం రేవంత్ రెడ్డి ప్రస్తావించారు. ఈవీ ఛార్జింగ్ స్టేషన్లతో కూడిన మల్టీ-లెవల్ పార్కింగ్ సౌకర్యాలను ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని ఉబెర్‌కు సూచించారు. పట్టణ రద్దీని తగ్గించేందుకు పార్కింగ్ నిర్వహణ రంగంలోకి ప్రవేశించే అవకాశాలపై అధ్యయనం చేయాలని కోరారు. సీఎం ప్రతిపాదనపై ఉబెర్ ప్రతినిధులు సానుకూలంగా స్పందించారు. దీనిపై సమగ్రంగా అధ్యయనం చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టనున్న 30,000 ఎకరాల భారత్ ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టు గురించి సీఎం వారికి వివరించారు. ప్రపంచంలోని ప్రముఖ కంపెనీలను ఆకర్షించడమే లక్ష్యంగా ఈ ప్రాజెక్టును రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టుపై ఆసక్తి చూపిన దారా ఖోస్రోషాహి, అక్కడ తమ కార్పొరేట్ కార్యాలయాన్ని ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని, తమ భవిష్యత్ విస్తరణకు ప్రభుత్వ సహకారం కావాలని కోరారు. ఈ సమావేశంలో ఉబెర్ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ మధు కన్నన్, ఉబెర్ ఇండియా ప్రెసిడెంట్ ప్రభ్‌జీత్ సింగ్, సీటీఓ ప్రవీణ్ నిప్పల్లి నాగ, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. వారం రోజుల భారత పర్యటనలో భాగంగా ఖోస్రోషాహి పలువురు కేంద్ర, రాష్ట్ర నాయకులతో మొబిలిటీ, టెక్నాలజీ, పెట్టుబడులపై చర్చిస్తున్నారు. కాగా, పార్కింగ్ ప్రాజెక్టులు, కొత్త కార్పొరేట్ ఆఫీస్ ఏర్పాటుకు సంబంధించి నిర్దిష్ట కాలపరిమితులను ప్రకటించనప్పటికీ, తెలంగాణలో పరస్పర సహకారంతో ముందుకు సాగాలని ఇరు పక్షాలు అంగీకరించాయి.

# ఆయన్ను చూసి నేర్చుకోండి

మొదటిపేజీ తరువాయి - కలిగిన రాజకీయ నాయకుడు" అని అభివర్ణించిన ఆ పత్రిక, నార్డిక్ దేశాల ప్రధానులు ఆయన నుంచి ఎంతో నేర్చుకోవాలని సూచిస్తూ ఒక ప్రత్యేక కథనాన్ని ప్రచురించింది. మే 18న ప్రధాని మోదీ నార్వే పర్యటనకు రానున్న నేపథ్యంలో ఈ కథనం వెలువడటం ప్రాధాన్యం సంతరించుకుంది. నార్డిక్ దేశాల ప్రధానులకు కనీసం 30 శాతం ప్రజామోదం కూడా దక్కడం లేదని, కానీ మోదీకి సుమారు 70 శాతం ప్రజామోదం ఉందని ఆ కథనం పేర్కొంది. "ఏ పెద్ద దేశంలోనూ ఏ నాయకుడికీ స్వదేశంలో మోదీ అంతటి జనాదరణ లేదు. ఆయన మళ్లీ పోటీ చేస్తే కచ్చితంగా గెలుస్తారు. ఇది యూరప్ నేతలకు అందని కల" అని వ్యాఖ్యానించింది. మోదీ విజయం వెనుక వేగవంతమైన ఆర్థికాభివృద్ధి, బలమైన భావజాలం, ప్రపంచంలోనే అత్యంత పటిష్టమైన రాజకీయ పార్టీ, ఆయన స్ఫూర్తిదాయక జీవిత ప్రస్థానం ఉన్నాయని విశ్లేషించింది సాధారణ కుటుంబం నుంచి వచ్చి, ఉన్నతస్థాయికి ఎదిగిన మోదీ ప్రస్థానం అరుదైనదని, ఈ విషయంలో ఆయనను నార్వే మాజీ ప్రధాని ఐనార్ గెర్హార్డ్‌సెన్‌తో పోల్చింది. ప్రస్తుతం భారత ఆర్థిక వ్యవస్థ 7 శాతం వృద్ధితో చైనాను మించి దూసుకెళ్తోందని, 2050 నాటికి ప్రపంచంలో రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని అంచనా వేసింది. పర్యావరణ హిత వృద్ధిలోనూ భారత్ ముందుందని, సౌర, పవన విద్యుత్ ఉత్పత్తిలో మూడో స్థానంలో ఉందని గుర్తుచేసింది. బీజేపీ పాలనలో మత ఘర్షణలు పెరిగాయన్న విమర్శలను కూడా ఈ కథనం తోసిపుచ్చింది. కాంగ్రెస్ హయాంలోనే ఎక్కువ హింసాత్మక ఘటనలు జరిగాయని, పొరుగు దేశాల నుంచి లక్షలాది మంది ముస్లింలు భారత్‌కు వలస వస్తున్నారని, కానీ భారత్ నుంచి వెళ్లడం లేదని పేర్కొంది. నియమాల ఆధారిత ప్రపంచం కోసం నార్వేకు భారత్ వంటి మిత్రదేశాలు అవసరమని, భారత్‌కు నీతులు చెప్పడం మాని, ఆ దేశం నుంచి నేర్చుకోవడానికి సిద్ధంగా ఉండాలని ఆ పత్రిక తన కథనాన్ని ముగించింది.

# అమెరికా 51వ రాష్ట్రంగా వెనెజువెలా ట్రంప్ పోస్టుతో దుమారం

మొదటిపేజీ తరువాయి - వెనెజువెలా అధ్యక్షుడు నికోలస్ మదురోను అమెరికా నిర్బంధించిన సమయంలో ఆయన నైట్ ట్రాక్ సూట్‌ను ధరించారు. ఆ సూట్‌ను పోలిన ట్రాక్ సూట్‌ను ధరించి, ఎయిర్ ఫోర్స్ వన్‌లో విమానంలో అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియో ప్రయాణిస్తున్నట్లు కూడా ఈ పోస్టు ఉంది. డొనాల్డ్ ట్రంప్ చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్‌తో సమావేశమయ్యేందుకు చైనాకు వెళ్లనున్న సమయంలో, సామాజిక మాధ్యమంలో ఈ పోస్టు పెట్టడం చర్చకు దారి తీసింది. వైట్ హౌస్ కూడా ఈ ఫొటోలను తన ఎక్స్ ఖాతాలో విడుదల చేసింది. వెనెజువెలాను తమ దేశంలోని కొత్త రాష్ట్రంగా పరిగణించాలని భావిస్తున్నట్లు ఇటీవల ఫాక్స్ న్యూస్‌తో ట్రంప్ పేర్కొన్నారు.

# కౌన్సిల్ తీరుపై విమర్శలు

మొదటిపేజీ తరువాయి - కౌన్సిల్ పనితీరులోని లోపాలను ఎత్తిచూపుతూ లేఖ రాశారు. నట్టి కుమార్ తన రాజీనామా లేఖలో కౌన్సిల్ నిర్వహణపై తీవ్రమైన ఆరోపణలు చేశారు. ముఖ్యంగా నిర్మాతలు, ఎగ్జిబిటర్ల మధ్య ఉండాల్సిన పర్సంటేజీ విధానం అమలులో కౌన్సిల్ పూర్తిగా విఫలమైందని ఆయన పేర్కొన్నారు. దీనివల్ల చిన్న, మధ్యతరగతి నిర్మాతలు తీవ్రంగా నష్టపోతున్నారని, ఎగ్జిబిటర్ల ఆధిపత్యం పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. కౌన్సిల్ నిర్ణయాల్లో పారదర్శకత లేదని, కార్యవర్గ సభ్యులకు సమాచారం ఇవ్వకుండానే సమావేశాలు నిర్వహిస్తున్నారని ఆయన విమర్శించారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు జరగడం లేదని... ఆడిటింగ్, ఆర్థిక నిర్వహణలో జవాబుదారీతనం లోపించిందని నట్టి కుమార్ లేఖలో వెల్లడించారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉండి కూడా తాను ఏమీ చేయలేనప్పుడు ఆ పదవిలో కొనసాగడం అర్థరహితమని ఆయన పేర్కొన్నారు. తన రాజీనామా తర్వాతైనా సభ్యులందరూ మేల్కొని, సంస్థను పారదర్శకంగా నడిపించాలని ఆయన కోరారు.ద

# బండి సంజయ్ కుమారుడు దేశం దాటి పోకుండా లుకౌట్ నోటీసులు జారీ చేయాలి

మొదటిపేజీ తరువాయి - దేశం దాటి పోకుండా పోలీసులు వెంటనే లుకౌట్ నోటీసులు జారీ చేయాలని కవిత డిమాండ్ చేశారు. ఒకవేళ నేరం రుజువైతే బండి సంజయ్ తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని స్పష్టం చేశారు. లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి తండ్రిగా బండి సంజయ్ ప్రధాని మోదీతో కలిసి వేదికను పంచుకోవడం ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు పంపిందని ఆమె అభిప్రాయపడ్డారు. బాధితురాలి జీవితాన్ని దెబ్బతీసేలా వీడియోలు పోస్ట్ చేసిన వారిని అరెస్ట్ చేయాలని, ఆ అకౌంట్లను బ్లాక్ చేయాలని కోరారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా కోసం సీఎం రేవంత్ రెడ్డి కేంద్రానికి లేఖ రాయాలని కవిత అన్నారు. ఇప్పటివరకు ఆయన ఈ ప్రాజెక్టును ఒక్కసారి కూడా సందర్శించకపోవడం ఏమిటని ఆమె ఆక్షేపించారు. ఏపీ సీఎం చంద్రబాబు పోలవరం కోసం కేంద్రంపై ఒత్తిడి తెస్తున్నారని, కానీ తెలంగాణ ప్రభుత్వం నీటి వనరుల వినియోగంలో విఫలమవుతోందని విమర్శించారు. తెలంగాణ రక్షణ సేన అధికారంలోకి వస్తే వాటర్ కమిషన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. కులగణనలో ఓబీసీ కాలమ్ తప్పనిసరిగా ఉండాలని, బీసీలకు 50 శాతం రిజర్వేషన్ల సాధన కోసం దేశవ్యాప్తంగా పోరాడతామని కవిత తెలిపారు. నీట్ పేపర్ లీక్ గురించి ఆమె మాట్లాడుతూ... జాతీయ స్థాయి పరీక్షల పేపర్ లీక్ ఘటనలను కేంద్రం సీరియస్‌గా తీసుకోవాలని, విద్యార్థుల జీవితాలతో ఆడుకోవద్దని హెచ్చరించారు. తెలంగాణలో ఉన్న రాజకీయ శూన్యతను భర్తీ చేయడానికే తమ పార్టీ పుట్టిందని ఆమె ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# గురుగ్రామ్ ఆసుపత్రికి సోనియా గాంధీ

వార్తలపై ఆ పార్టీ స్పష్టత ఇచ్చింది. ఆమె గురుగ్రామ్‌లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో సాధారణ వైద్య పరీక్షలు (రొటీన్ చెకప్) చేయించుకున్నారని, అనంతరం తిరిగి ఇంటికి చేరుకున్నారని తెలిపింది. ఆమెకు చిన్నపాటి శస్త్రచికిత్స జరిగిందంటూ వచ్చిన వార్తల్లో నిజం లేదని స్పష్టం చేసింది. ఈ విషయంపై కాంగ్రెస్ నేత జైరాం రమేశ్ ఒక ప్రకటన విడుదల చేశారు. "సీపీపీ ఛైర్‌పర్సన్ సోనియా గాంధీ రొటీన్ మెడికల్ చెకప్ చేయించుకున్నారు. ప్రస్తుతం ఆమె ఇంటికి తిరిగి వచ్చారు" అని క్లుప్తంగా తెలిపారు. 79 ఏళ్ల సోనియా గాంధీ ఇటీవల కాలంలో పలు ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న విషయం తెలిసిందే. ఈ ఏడాది మార్చి నెలలో అస్వస్థతగా ఉండటంతో ఢిల్లీలోని సర్ గంగారామ్ ఆసుపత్రిలో చేరారు. అంతకుముందు జనవరిలో వాతావరణ కాలుష్యం కారణంగా శ్వాస సంబంధిత సమస్యలతో ఆసుపత్రిలో చికిత్స తీసుకున్నారు. గతేడాదిలో కూడా కడుపు సంబంధిత సమస్యలు, ఇతర సాధారణ పరీక్షల కోసం ఆమె పలుమార్లు ఆసుపత్రిలో చేరారు. రాజస్థాన్ నుంచి రాజ్యసభ ఎంపీగా ఉన్న సోనియా గాంధీ, గతంలో ఐదుసార్లు లోక్‌సభకు ఎన్నికయ్యారు. కాంగ్రెస్ అధ్యక్షురాలిగా రెండుసార్లు పనిచేసిన ఆమె, ఇప్పటికీ పార్టీ సంస్థాగత, రాజకీయ వ్యవహారాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారు.

# 'మేడ్ ఇన్ ఆంధ్ర మేడ్ ఫర్ ఇండియా మేడ్ ఫర్ ది వరల్డ్'

మొదటిపేజీ తరువాయి - ఈ బృహత్కార్యంలో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల (ఎంఎస్‌ఎంఈ) పాత్ర అత్యంత కీలకమని ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. "మేడ్ ఇన్ ఆంధ్ర -- మేడ్ ఫర్ ఇండియా -- మేడ్ ఫర్ ది వరల్డ్" అనే నినాదాన్ని సాకారం చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని ఆయన తెలిపారు. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ), ఏపీ ఎంఎస్‌ఎంఈ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, సీఐఐ సంయుక్తంగా విజయవాడలో నిర్వహించిన ఎస్‌ఎంఈ ఐపీఓపై అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

### యువగళం యాత్రే స్ఫూర్తి

తన యువగళం పాదయాత్రే 20 లక్షల ఉద్యోగాల లక్ష్యానికి స్ఫూర్తినిచ్చిందని లోకేష్ వివరించారు. "3132 కిలోమీటర్ల పాదయాత్రలో ఎందరో ప్రజల కష్టసుఖాలు చూశాను. పెనుగొండలో కియా అనుబంధ సంస్థలో పనిచేస్తున్న పద్మావతి అనే సోదరి తన అనుభవాన్ని పంచుకుంది. కియా రాకముందు గృహిణిగా ఉన్న ఆమె, పరిశ్రమ వచ్చాక ఉద్యోగంలో చేరి నెలకు రూ.30 వేలు సంపాదిస్తూ కుటుంబానికి ఆసరాగా నిలుస్తోంది. ఆమె కథ విన్నాక ఉద్యోగ కల్పన ప్రాధాన్యం నాకు మరింత అర్థమైంది. ఆ ఆలోచన నుంచే 20 లక్షల ఉద్యోగాల లక్ష్యం పుట్టింది" అని లోకేష్ పేర్కొన్నారు.

### పెట్టుబడుల గమ్యస్థానంగా ఆంధ్రప్రదేశ్

గడిచిన 23 నెలల్లో ఆంధ్రప్రదేశ్ పెట్టుబడులకు స్వర్గధామంగా మారిందని మంత్రి తెలిపారు. "ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రానికి బ్రాండ్ అంబాసిడర్‌గా మారి ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడులను ఆకర్షిస్తున్నారు. ఇప్పటివరకు 800 ప్రాజెక్టుల ద్వారా రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులు, 24 లక్షల ఉద్యోగాల కల్పనకు ఒప్పందాలు కుదిరాయి. గూగుల్, ఆర్సెలార్ మిట్టల్ వంటి దిగ్గజ సంస్థలు రూ.1.35 లక్షల కోట్ల చొప్పున పెట్టుబడులతో ముందుకొచ్చాయి. వాటికి శంకుస్థాపనలు కూడా జరిగాయి. రాయల్ ఎన్ఫీల్డ్, టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి కంపెనీలతో పాటు పుట్టపర్తిలో ఫైటర్ జెట్ తయారీ కేంద్రం 'సావీజూ' ప్రాజెక్టు కూడా రాష్ట్రానికి రాబోతోంది" అని వెల్లడించారు.ఒక పెద్ద పెట్టుబడి వస్తే దాని చుట్టూ అనేక అనుబంధ పరిశ్రమలు ఎలా వస్తాయో వివరిస్తూ 'మల్టిప్లయర్ ఎఫెక్ట్' గురించి లోకేష్ మాట్లాడారు. "విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు కారణంగా, దానికి అవసరమైన కూలింగ్ సిస్టమ్స్ సరఫరా కోసం క్యారియర్ కంపెనీ శ్రీసిటీలో యూనిట్ ఏర్పాటు చేస్తోంది. ఇదే మల్టిప్లయర్ ఎఫెక్ట్," అని ఆయన వివరించారు.

### అభివృద్ధి వికేంద్రీకరణే ప్రభుత్వ లక్ష్యం

'ఒకే రాజధాని -- అభివృద్ధి వికేంద్రీకరణ' అనేదే ప్రభుత్వ విధానమని లోకేష్ స్పష్టం చేశారు. "రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను 2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్లకు చేర్చాలనే లక్ష్యంతో ఉన్నాం. దీనికోసం రాష్ట్రవ్యాప్తంగా 22 పారిశ్రామిక క్లస్టర్లను అభివృద్ధి చేస్తున్నాం. రాయలసీమలో ఆటోమొబైల్, కోస్తాలో ఆక్వా, ఉత్తరాంధ్రలో ఫార్మా, డేటా సెంటర్లు వంటి రంగాలపై దృష్టి సారించాం. నియోజకవర్గానికో ఎంఎస్‌ఎంఈ పార్కును ఏర్పాటు చేయబోతున్నాం," అని తెలిపారు.

### ఎంఎస్‌ఎంఈలకు ప్రభుత్వ అండ

"మాకు గూగుల్ ఎంత ముఖ్యమో, రూ.50 లక్షల పెట్టుబడితో మొదలయ్యే చిన్న పరిశ్రమ కూడా అంతే ముఖ్యం. 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' నుంచి 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' వైపు పయనిస్తున్నాం. పారిశ్రామికవేత్తలకు ఏ కష్టం వచ్చినా తాను ఒక మెసేజ్ దూరంలో ఉంటానని" భరోసా ఇచ్చారు. రాబోయే మూడు నెలల్లో కనీసం 100 ఎంఎస్‌ఎంఈ కంపెనీలు ఎన్ఎస్ఈలో లిస్ట్ అయ్యేలా ఎంఎస్‌ఎంఈ శాఖ కృషి చేయాలని మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌కు లోకేష్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌ఎంఈ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎంపీలు లావు శ్రీకృష్ణదేవరాయలు, కేశినేని శివనాథ్, ఎన్ఎస్ఈ సీఈఓ ఆశిష్ కుమార్ చౌహాన్ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై చంద్రబాబు ఉక్కుపాదం

మొదటిపేజీ తరువాయి - లక్ష్యంగా సచివాలయంలో బుధవారం ఆయన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో సైబర్ నేరాల తీవ్రత, వాటిని అరికట్టేందుకు తీసుకుంటున్న చర్యలపై అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. ఈ సమావేశంలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా సహా పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు రాష్ట్రంలోని సైబర్ నేరాల పరిస్థితిని ముఖ్యమంత్రికి వివరించారు. రాష్ట్రంలో సైబర్, ఆర్థిక నేరాలకు సంబంధించి '1930' టోల్ ఫ్రీ నెంబర్‌కు బాధితుల నుంచి ఏకంగా 9.29 లక్షల ఫిర్యాదులు అందాయని, ఇది సమస్య తీవ్రతకు అద్దం పడుతోందని తెలిపారు. ఇప్పటివరకు బాధితులు సుమారు రూ.652 కోట్ల మేర నగదును కోల్పోయారని అధికారులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. ప్రస్తుతం పెట్టుబడుల పేరుతో జరుగుతున్న మోసాలే (ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్స్) అతిపెద్ద ఆర్థిక నేరంగా మారాయని ఆందోళన వ్యక్తం చేశారు. వీటితో పాటు ఫిషింగ్, విషింగ్, క్రెడిట్/డెబిట్ కార్డు మోసాలు, ఆన్‌లైన్ లోన్ ఫ్రాడ్స్, 'డిజిటల్ అరెస్ట్' వంటి కొత్త తరహా మోసాలతో ప్రజలు నిలువునా దోపిడీకి గురవుతున్నారని వివరించారు. అయితే, సీఐడీ సైబర్ క్రైమ్ విభాగం, బ్యాంకర్లతో కలిసి సమర్థవంతంగా పనిచేస్తూ రూ.116 కోట్లకు పైగా మొత్తాన్ని నేరగాళ్ల ఖాతాల్లోకి వెళ్లకుండా నిలువరించగలిగామని అధికారులు చెప్పడం కొంత ఊరటనిచ్చింది. 'గోల్డెన్ అవర్'లో తక్షణమే స్పందించడం ద్వారా ఇది సాధ్యమైందని తెలిపారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు, సైబర్ నేరగాళ్ల ఆగడాలకు అడ్డుకట్ట వేయాలంటే పోలీస్ యంత్రాంగం, బ్యాంకర్ల మధ్య మరింత దృఢమైన సమన్వయం అవసరమని స్పష్టం చేశారు. ఇతరుల బ్యాంకు ఖాతాలను నేరగాళ్లు దుర్వినియోగం చేయకుండా కఠిన చర్యలు తీసుకోవాలని, ఇందుకోసం ఒక సమగ్ర 'ఏపీ సైబర్ పాలసీ'ని రూపొందించాలని దిశానిర్దేశం చేశారు. రాష్ట్ర స్థాయిలో సీఐడీ ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్ ఇన్వెస్టిగేషన్ యూనిట్ పనిచేస్తోందని అధికారులు తెలిపారు. ఇప్పటికే విజయవాడ, విశాఖపట్నం, తిరుపతిలలో ప్రత్యేక సైబర్ పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేశామని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ముఖ్యమంత్రికి వివరించారు. ఈ సమీక్షలో హోంశాఖ కార్యదర్శి కుమార్ విశ్వజిత్, సీఐడీ చీఫ్ రవిశంకర్ అయ్యన్నార్, ఏపీ ఫోరెన్సిక్స్ సలహాదారు కేపీసీ గాంధీ, ఐటీ శాఖ కార్యదర్శి కాటమనేని భాస్కర్, వివిధ బ్యాంకుల ఉన్నతాధికారులు పాలుపంచుకుని తమ అభిప్రాయాలను పంచుకున్నారు.

# వివాదంతో వెనక్కి తగ్గిన విజయ్ సర్కార్

బుధవారం ఉదయం విశ్వాస పరీక్షలో నెగ్గిన వెంటనే, రాధన్ పండిట్ వెట్రివేల్ అనే జ్యోతిష్కుడిని ముఖ్యమంత్రికి ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ (పొలిటికల్)గా నియమించడం పెను దుమారం రేపింది. మిత్రపక్షాలు, ప్రతిపక్షాల నుంచి వచ్చిన తీవ్ర వ్యతిరేకతతో ప్రభుత్వం కొన్ని గంటల్లోనే ఆ నియామకాన్ని వెనక్కి తీసుకుంది. విశ్వాస పరీక్ష సందర్భంగా అసెంబ్లీలో మాట్లాడిన డీఎండీకే చీఫ్ ప్రేమలత విజయకాంత్, ఈ నియామకాన్ని తీవ్రంగా ఖండించారు. "ముఖ్యమంత్రి ఓఎస్డీగా ఒక జ్యోతిష్కుడిని నియమించడాన్ని నేను ఖండిస్తున్నాను. దీని ద్వారా యువతకు ఎలాంటి సందేశం ఇవ్వాలనుకుంటున్నారు? ఆయన మీ వ్యక్తిగత జ్యోతిష్కుడైతే, వ్యక్తిగతంగానే ఉంచుకోవాలి" అని ఆమె ఘాటుగా వ్యాఖ్యానించారు. ప్రభుత్వానికి మద్దతిస్తున్న కీలక మిత్రపక్షాలైన విడుతలై చిరుతైగల్ కట్చి (వీసీకే), కాంగ్రెస్ కూడా ఈ నిర్ణయంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశాయి. "ఇది ఒక లౌకిక ప్రభుత్వంలో ఆమోదయోగ్యం కాదు. ప్రజలలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడం ప్రభుత్వ కర్తవ్యం" అని వీసీకే ప్రధాన కార్యదర్శి డి. రవికుమార్ పేర్కొంటూ, వెంటనే అతడిని తొలగించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ఎంపీ శశికాంత్ సెంథిల్ కూడా.. "ఒక జ్యోతిష్కుడికి ఓఎస్డీ పదవి ఎందుకు అవసరం?" అని సోషల్ మీడియాలో ప్రశ్నించారు. విమర్శలు వెల్లువెత్తడంతో టీవీకే నేత సీటీ నిర్మల్ కుమార్ తొలుత ఈ నియామకాన్ని సమర్థించే ప్రయత్నం చేశారు. వెట్రివేల్‌ను మీడియా ప్రతినిధిగా నియమించామని, ఆయన వృత్తితో సంబంధం లేదని తెలిపారు. అయితే, ఒత్తిడి పెరగడంతో ప్రభుత్వం వెనక్కి తగ్గింది. ఆసక్తికరంగా ఈ విషయంలో బీజేపీ విజయ్ కు అనుకూలంగా స్పందించింది. రాధన్ పండిట్ వెట్రివేల్‌కు గతంలోనూ రాజకీయ ప్రముఖులతో సంబంధాలున్నాయి. దివంగత ముఖ్యమంత్రి జయలలితకు కూడా ఆయన సలహాదారుగా వ్యవహరించినట్లు సమాచారం. అక్రమాస్తుల కేసులో ఆమె జైలుకు వెళ్లరని వెట్రివేల్ చెప్పిన జోస్యం విఫలం కావడంతో వారి మధ్య విభేదాలు వచ్చినట్లు కథనాలొచ్చాయి. ఏదేమైనా, మిత్రపక్షాల నుంచి వచ్చిన తీవ్ర ఒత్తిడి కారణంగా, విజయ్ సర్కార్ వివాదాస్పద నియామకాన్ని రద్దు చేసుకోవలసి వచ్చింది.

# పెట్రోల్, డీజిల్ ధరల పెంపు తప్పదా?..

మొదటిపేజీ తరువాయి - పెరుగుతున్న ఇంధన ధరలు దేశ ద్రవ్యోల్బణ లక్ష్యాలకు సవాలుగా మారుతున్నాయని, దీనిపై ఆర్‌బీఐ తగిన చర్యలు తీసుకునే అవకాశం ఉందని ఆయన సూచించారు. స్విట్జర్లాండ్‌లో మంగళవారం జరిగిన ఒక సదస్సులో మల్హోత్రా మాట్లాడుతూ.. "పశ్చిమాసియా సంక్షోభం ఇలాగే కొనసాగితే, రిటైల్ ఇంధన ధరల పెంపు అనేది కేవలం సమయం మీద మాత్రమే ఆధారపడి ఉంటుంది. దీనివల్ల రవాణా ఖర్చులు పెరిగి, ద్రవ్యోల్బణం మరింత అధికమవుతుంది" అని హెచ్చరించారు. ఆర్‌బీఐ తదుపరి ద్రవ్య పరపతి విధాన సమావేశం జూన్ 5న జరగనుందని, వడ్డీ రేట్లపై అప్పుడు నిర్ణయం తీసుకుంటారని తెలిపారు. ఈ ఏడాది ఏప్రిల్ సమావేశంలో ఆర్‌బీఐ మానిటరీ పాలసీ కమిటీ రెపో రేటును 5.25 శాతం వద్ద యథాతథంగా ఉంచిన సంగతి తెలిసిందే. "పరిస్థితిని బట్టి మా విధానాలు ఉంటాయి. షాక్ తాత్కాలికమైతే సర్దుకుపోతాం. కానీ, అది దీర్ఘకాలం కొనసాగితే కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది" అని ఆయన వివరించారు. మరోవైపు కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్‌దీప్ సింగ్ పూరి మాట్లాడుతూ.. దేశంలో పెట్రోల్, డీజిల్, ఎల్పీజీ నిల్వలు సరిపడా ఉన్నాయని అన్నారు. అయితే, ప్రభుత్వ రంగ చమురు సంస్థలు భారీ నష్టాలను ఎదుర్కొంటున్నాయని, ధరల పెంపు అనివార్యం కావచ్చని సూచనప్రాయంగా తెలిపారు. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధర బ్యారెల్‌కు 100 డాలర్లు దాటినప్పటికీ, దేశంలో ధరలు పెంచకపోవడంతో ప్రభుత్వ రంగ చమురు మార్కెటింగ్ కంపెనీలు రోజుకు దాదాపు రూ.1,000 కోట్ల నష్టాన్ని భరిస్తున్నాయని ఆయన వెల్లడించారు. భారత్ తన ముడి చమురు అవసరాల్లో 88 శాతం దిగుమతి చేసుకుంటోంది. దీనివల్ల అంతర్జాతీయ ధరల పెరుగుదల ప్రభావం తీవ్రంగా ఉంటుంది. ఇప్పటివరకు చమురు సంస్థల అండర్-రికవరీలు రూ.1.98 లక్షల కోట్లకు చేరగా, ప్రస్తుత జూన్ త్రైమాసికంలో నష్టాలు రూ.1 లక్ష కోట్లకు దగ్గరగా ఉన్నాయని పూరి తెలిపారు. సరఫరాకు అంతరాయం కలగకుండా ఎల్పీజీ ఉత్పత్తిని పెంచామని, ప్రస్తుతం దేశంలో 76 రోజులకు సరిపడా ముడి చమురు నిల్వలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఇప్పటివరకు ఎక్సైజ్ సుంకాలు తగ్గించడం, చమురు సంస్థలు నష్టాలు భరించడం ద్వారా ప్రభుత్వం ధరలను నియంత్రించినప్పటికీ, ప్రస్తుత పరిస్థితుల్లో ధరల పెంపు అనివార్యమనే సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

# నా కుమారుడ్ని నేరస్తుడిగా చూపే ప్రయత్నం చేస్తున్నారు

మొదటిపేజీ తరువాయి - మంత్రి బండి సంజయ్ కుమార్ తొలిసారిగా స్పందించారు. తన కుమారుడిని ఒక నేరస్తుడిగా చిత్రీకరించే ప్రయత్నం జరుగుతోందని ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కరీంనగర్‌లో జరిగిన హిందూ ఏక్తా యాత్రలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. "ఏ తప్పూ చేయలేదని నా కుమారుడు చెబుతున్నాడు. అతడిని నేను సమర్థించడం లేదు. చట్టాన్ని, న్యాయాన్ని గౌరవిస్తా. కోర్టు నిర్ణయాన్ని శిరసావహిస్తాం" అని బండి సంజయ్ పేర్కొన్నారు. తన కుమారుడిపై జరుగుతున్న దాడిని చూసి కన్నపేగు తల్లడిల్లుతోందని, తన భార్య డిప్రెషన్‌లోకి వెళ్తోందని ఆయన ఉద్వేగానికి లోనయ్యారు. రాజకీయ కారణాలతోనే తన కుటుంబాన్ని రోడ్డు మీదకు లాగుతున్నారని ఆరోపించారు. నేను భయపడుతున్నానని ప్రత్యర్థులు అనుకుంటున్నారని, నేనెప్పుడూ భయపడనని అన్నారు. కుతంత్రాలు చేసిన వారితో పాటు నా కుటుంబం, నా పార్టీని ఇబ్బంది పెట్టిన ఏ ఒక్కరినీ వదిలిపెట్టనని బండి సంజయ్ హెచ్చరించారు. గత డిసెంబర్ 31న హైదరాబాద్ శివారులోని మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లో 17 ఏళ్ల బాలికపై లైంగిక దాడికి పాల్పడ్డాడన్న ఆరోపణలతో భగీరథ్‌పై మే 8న పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో పోక్సో చట్టం కింద కేసు నమోదైన విషయం తెలిసిందే. ఈ కేసులో విచారణను పర్యవేక్షించేందుకు తెలంగాణ ప్రభుత్వం డీసీపీ రితిరాజ్‌ను ప్రత్యేక అధికారిగా నియమించింది. మరోవైపు ఈ కేసులో ముందస్తు బెయిల్ కోరుతూ బండి భగీరథ్ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు.

# చైనా చేరుకున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో భేటీ



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చైనా చేరుకున్నారు. రాజధాని బీజింగ్‌లో బుధవారం సాయంత్రం ప్రత్యేక విమానంలో ట్రంప్ చైనాలో అడుగుపెట్టారు. రెండు రోజులపాటు ఆయన చైనాలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా చైనా అధ్యక్షుడు జి జిన్‌పింగ్‌తో భేటీ అవుతారు. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించనున్నారు. ఒకపక్క ఇరాన్‌తో యుద్ధం సాగిస్తున్న వేళ అమెరికా అధ్యక్షుడు ట్రంప్.. చైనాలో పర్యటించడం ప్రాధాన్యం సంతరించుకుంది. ట్రంప్ అధ్యక్ష హోదాలో చైనాలో పర్యటించడం ఇది రెండోసారి. చివరగా ఆయన 2017లో చైనాలో పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా చైనా--అమెరికాల మధ్య కీలక అంశాలపై చర్చలు, ఒప్పందాలు జరగనున్నాయి. వ్యాపారం, వాణిజ్యం, టెక్నాలజీ, సైనిక, రక్షణ అంశాలతోపాటు తైవాన్ అంశంపై కూడా చర్చించే అవకాశం ఉంది. అలాగే, స్టేట్ బాంక్వెట్, టీ రిసెప్షన్ వంటి కార్యక్రమాలకు కూడా ట్రంప్ హాజరవుతారు. చైనా, అమెరికా.. ప్రపంచంలోనే రెండు పెద్ద ఆర్థిక వ్యవస్థలు కలిగిన దేశాలు. ఇరు దేశాల మధ్య అనేక అంశాల్లో సహకారంతోపాటు, పలు అంశాల్లో విభేధాలు కూడా ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే ట్రంప్ పర్యటనకు ముందు అమెరికాలోని చైనా రాయబార కార్యాలయం ఒక ప్రకటన జారీ చేసింది. తైవాన్, ప్రజాస్వామ్యం, మానవ హక్కులు, చైనా రాజకీయ అంశాలు, చైనా అభివృద్ధి హక్కులు వంటి అంశాలపై ఎలాంటి చర్చలు జరపరాదని ప్రకటించింది. ఈ నాలుగు అంశాల్ని రెడ్‌లైన్‌గా ప్రకటించింది. అమెరికా ఈ లైన్ దాటకూడదని హెచ్చరించింది. వ్యూహాత్మక, స్థిరమైన, నిర్మాణాత్మక భాగస్వామ్యం కోసం ఇరు దేశాలు ప్రయత్నించాలని, పరస్పర గౌరవం, శాంతియుత సహకారం ఉండాలని సూచించింది. ట్రంప్, జిన్‌పింగ్ భేటీలో వ్యాపారం, వాణిజ్యంతోపాటు ఏఐ అంశాలు ప్రధానంగా చర్చకు వచ్చే అవకాశం ఉంది.

# బండి సాయి భగీరథను వెంటనే అరెస్టు చేయాలి :కొండు బానే ష్,

రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,

తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం,




**బెల్లంపల్లి మే 13 (అఖండ భూమి న్యూస్):** కేంద్ర హోం శాఖ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి సాయి భగీరథపై నమోదైన ఫోక్సో కేసులో వెంటనే అరెస్టు చేసి నిష్పక్షపాతంగా విచారణ చేపట్టాలని,హైదరాబాద్ పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ లో ఈ నెల 8న మైనర్ బాలిక ఫిర్యాదు మేరకు ఫోక్సో కేసు నమోదయ్యి ఐదు రోజులు గడుస్తున్నప్పటికీ ఇప్పటివరకు పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం అనుమానాలకు తావిస్తోందని,పోక్సో కేసుల్లో నిందితుడిని వెంటనే అరెస్టు చేసి విచారణ చేపట్టాల్సిన నిబంధనలు ఉన్నప్పటికీ అమలు చేయడం లేదని, గతంలో కూడా బండి సాయి భగీరథ పై ఈ వ్ టీజింగ్,ర్యాగింగ్,దాడుల ఆరోపణలు వచ్చాయని,ఈ కేసు నుంచి తప్పించుకునేందుకు బాధిత బాలికపై కౌంటర్ కేసులు నమోదు చేయడం దుర్మార్గమని,రాజకీయ,ఆర్థిక ప్రభావంతో కేసును మాపి చేయాలని ప్రయత్నాలు జరుగుతున్నాయని,మహిళలపై,బాలికలపై జరుగుతున్న దాడుల విషయంలో కేంద్ర ప్రభుత్వం,బిజెపి నాయకత్వం ద్వంద్వ వైఖరి అవలంబిస్తోందని,రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి బాధిత బాలికకు భద్రత కల్పించాలని,కేసును నిష్పక్షపాతంగా విచారించాలని,అలాగే కేంద్ర హోం శాఖ సహాయక మంత్రి బండి సంజయ్ ని వెంటనే పదవి నుంచి తొలగించాలని,బానేష్ డిమాండ్ చేశారు.

# ఘనంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం






**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; మే 13 (అఖండ భూమి న్యూస్):** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం పట్టణంలో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ముఖ్య అతిథిగా హాజరై ప్రజా సంక్షేమం, గ్రామాభివృద్ధి, విద్యా పురోగతిపై ప్రభుత్వ లక్ష్యాలను వివరించారు. ప్రజల భాగస్వామ్యంతోనే అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతమవుతాయని పేర్కొంటూ, ప్రతి ఒక్కరూ ప్రభుత్వ కార్యక్రమాలకు సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ శ్రీమతి ఇప్ప ఉమారాణి-శ్రీనివాస్, వైస్ చైర్మన్ గోదావరి స్వామి, గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి (డిఇఓ) రాజు, మండల విద్యాశాఖ అధికారి యెల్లయ్య పాల్గొని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. విద్యార్థులు విద్యతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ ప్రతిభ కనబరచాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. దేశభక్తి గీతాలు, నృత్య ప్రదర్శనలు, జానపద కళారూపాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. విద్యార్థులను ప్రోత్సహించిన ఉపాధ్యాయులను అతిథులు అభినందించారు. వక్తలు పేర్కొన్నారు. కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# నీట్ పరీక్ష రద్దుకు కేంద్రమే బాధ్యత వహించాలి

జిల్లా కాంగ్రెస్ నాయకులు నాగరాజ్ గౌడ్ ..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; మే 13 (అఖండ భూమి న్యూస్):** నీట్ పరీక్ష రద్దుకు పూర్తిగా కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని జిల్లా కాంగ్రెస్ నాయకులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్ ఓక ప్రకటనలో బుధవారం తెలిపారు నీట్ (నీట్ యూజీ) 2026 పరీక్ష ప్రశ్నపత్రం రాజస్తాన్ లో లీకేజీ నేపథ్యంలో పరీక్షను రద్దు చేయడం, తిరిగి నిర్వహించడం పూర్తిగా కేంద్ర ప్రభుత్వం, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్ టి ఏ)ల వైఫల్యమేనని ఆయన అన్నారు. దేశవ్యాప్తంగా 23 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటున్నారని, దీనికి కేంద్రమే బాధ్యత వహించాలన్నారు.ఏటా జరిగే పేపర్ లీకులు, అక్రమాలతో విద్యార్థుల భవిష్యత్తు, తల్లిదండ్రుల కష్టం వృధా అవుతుందన్నారు.మళ్లీ పరీక్ష నిర్వహించనున్న నేపథ్యంలో, కౌన్సెలింగ్ మరియు అడ్మిషన్లు ఆలస్యం కానున్నాయని, దీనివల్ల విద్యార్థులు తీవ్ర ఆందోళన చెందుతున్నారనీ అకాడమిక్ ఇయర్ దెబ్బతినకుండా కేంద్రం చొరవ చూపాలన్నారు నీట్ పరీక్ష నిర్వహణలో ఎన్ టి ఏ బాధ్యతారహితంగా వ్యవహరించిందని, కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు.

# కూలర్ షాక్ తగిలి బాలిక పరిస్థితి విషమం

జిల్లా ఆసుపత్రికి తరలింపు..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ మే 13 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, మండలంలోని పిప్రి గ్రామానికి చెందిన నిశ్విత (9) సంవత్సరాల బాలిక విండో కూలర్ బాడీ కి షార్ట్ సర్క్యూట్ కావడంతో దాన్ని ముట్టుకున్న నిశ్వితకు షాక్ తగిలి అపస్మారకత స్థితికి వెళ్ళింది. 108 అంబులెన్స్ లో ఆర్మూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పిల్లల నిపుణులు డాక్టర్ అజయ్ కుమార్ పరీక్షించి పల్స్ రేట్ తగ్గిపోయి, హార్ట్ బీట్ పెరిగిందని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలని బంధువులకు తెలిపారు. బంధువులు వెంటనే ఆర్మూర్ లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం చిన్నారి పరిస్థితి బాగానే ఉన్నట్టు తెలిసింది. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. ఉదయం స్నానం చేసిన నిశ్విత తల వెంట్రుకలు బిడ్డ కూలర్ వద్ద నిలబడి ఆరబెట్టుకుంటుండగా కూలర్ కు తగిలింది. అప్పటికే కూలర్ కు షార్ట్ సర్క్యూట్ కావడంతో కింద పడిపోయింది. ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్ కు కాల్ చేసి సమాచారం ఇచ్చారు. వెంటనే ఆర్మూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చారు. గత వేసవికాలంలో కూలర్ షార్ట్ సర్క్యూట్ వల్ల చనిపోయిన సందర్భాలున్న తల్లిదండ్రులు జాగ్రత్త చర్యలు తీసుకోకపోవడం వల్ల పిల్లలు ఇలా షార్ట్ సర్క్యూట్ బారిన పడుతున్నారు. ఇప్పటికైనా ఇంటి యజమానులు నాసిరకం కూలర్ల పట్ల జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# వస్తా మళ్లీ వస్తా ఆరు నెలల్లో తిరిగి వస్తా

-ఆరు ఇచ్చి వచ్చారు-ఎనిమిది ఇచ్చి వస్తా..




**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ మే 13 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, గత నెల 30న బదిలీ అయ్యాక అదేరోజు సాయంత్రం మున్సిపల్ కమిషనర్ ఉమామహేశ్వరరావు ఆవేశంగా అన్న మాటలివి. తను ప్రజాప్రతినిధులకు సహకరించడం లేదని బదిలీ చేయిస్తారా, ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులతో ఆటలాడుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మీకు సహకరించేందుకు మేము లంచావతారమెత్తాలా, మీ స్వార్థం కోసం మేము బలి కావాల్నా, ఆరు నెలల్లో మళ్లీ వస్తా తిరిగి వస్తా, ఆరు ఇచ్చి వచ్చారు-ఎనిమిది ఇచ్చి మళ్లీ వస్తానని కార్యాలయం అధికారులు, సిబ్బంది ఎదుట ఆవేశంగా అన్నారు. ఈ 6, 8 సంఖ్యల అర్థం, పరమార్థం ఏంటో, ఉమామహేశ్వరరావు ఎందుకు అలా అన్నారో, ఎవరిని ఉద్దేశించి అన్నారో, ఎందుకంత ఆవేశపడ్డారో తెలియదు కానీ ఆయన పోతూ పోతూ ఆయన మనసులో ఉన్న ఆవేదనను వెళ్లగక్కి వెళ్లారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మూడో రోజు "విద్యా వారోత్సవాలు"

డిగ్రీలో మంచి మార్కులు సాధించిన మెరిట్ విద్యార్థులకు సన్మానం

ప్రజా ప్రతినిధులకు డిగ్రీ కొత్త కోర్సులపై అవగాహన

'ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక'లో భాగంగా కార్యక్రమాలు

ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్





**బెల్లంపల్లి మే 13 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్నటువంటి "ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా కళాశాల విద్యాశాఖ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న "విద్యా వారోత్సవాల్లో" భాగంగా మూడో రోజు అయిన బుధవారం ఉదయం బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ డపీజీ కళాశాలలో మెరిట్ విద్యార్థులకు సన్మాన కార్యక్రమం నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు. ప్రిన్సిపాల్ మరియు బోధన,బోధనేతర సిబ్బంది, విద్యార్థిని,విద్యార్థుల సమక్షంలో డిగ్రీలో మంచి మార్కులు సాధించిన మెరిట్ విద్యార్థులకు సన్మానం చేశారు. భవిష్యత్తులో వారు మంచి స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.

**డిగ్రీ కొత్త కోర్సులపై ప్రజాప్రతినిధులకు అవగాహన**

బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ద్వారా అందిస్తున్న బిఏ హానర్స్ అలాగే ఏఈడిపి వంటి కొత్త కోర్సుల గురించి ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ ఆధ్వర్యంలో అధ్యాపకులు బెల్లంపల్లి పట్టణంలోని ఆర్ఆర్ఆర్ కన్వెన్షన్ హాలుకు వెళ్లి ప్రజాప్రతినిధులకు అవగాహన కల్పించారు. బెల్లంపల్లి నియోజకవర్గంలోని సర్పంచులు మరియు బెల్లంపల్లి మున్సిపాలిటీ కౌన్సిలర్లకు అక్కడ కరపత్రాలు అందజేశారు.పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్,వైస్ ప్రిన్సిపాల్ మేడ తిరుపతి,అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అధ్యాపకులు,సూపరింటెండెంట్, బోధనేతర సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.



# డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపులో అవకతవకలు

రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యంతో సమగ్ర సర్వే నిర్వహించకుండా లబ్ధిదారులను ఎంపిక చేశారంటూ నిరుపేదల ఆవేదన.







**బెల్లంపల్లి మే 13(అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో నిర్వహించిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల లక్కీ డ్రా పంపిణీ కార్యక్రమం వివాదాస్పదంగా మారింది.ఇల్లు దక్కని పలువురు నిరుపేదలు ఆవేదన వ్యక్తం చేస్తూ కన్నీటి పర్యంతమయ్యారు.అర్హులైన పేదలను పక్కనపెట్టి అనర్హులకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు కేటాయించారని వారు తీవ్ర ఆరోపణలు చేశారు.లబ్ధిదారుల ఎంపికలో అధికారులు సరైన విచారణ నిర్వహించలేదని,సమగ్ర సర్వే చేపట్టకుండా తొందరపాటుగా జాబితాలను సిద్ధం చేశారని ఆరోపించారు.ఇప్పటికే సొంత ఇండ్లు కలిగిన వారు,ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నవారు,అంగన్‌వాడీ టీచర్లు,సింగరేణి ఉద్యోగులు,ఆర్థికంగా బలపడ్డ వ్యక్తులకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కేటాయించారని నిరుపేదలు మండిపడ్డారు.డబ్బు, పలుకుబడి ఉన్నవారికే ఇండ్లు దక్కాయని ఆరోపించారు. తాము ఎన్నోఏళ్లుగా కిరాయి ఇళ్లలో ఉంటూ పేదరికంలో జీవనం సాగిస్తున్నప్పటికీ తమ పేర్లు జాబితాలో లేకపోవడం తీవ్ర అన్యాయమని వాపోయారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అయినా నిజమైన పేదలకు న్యాయం జరుగుతుందని ఆశించామని,కానీ చివరకు ధనవంతులకు,ఉద్యోగులకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు కేటాయించడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.అర్హుల జాబితాను మళ్లీ పరిశీలించి నిజమైన పేదలకు న్యాయం చేయాలని బాధితులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.ఇక డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపులో భారీ అక్రమాలు జరిగాయని బీఆర్ఎస్ నేతలు ఆరోపించారు.అలాట్మెంట్ ప్రక్రియలో అడ్మినిస్ట్రేషన్ వ్యవస్థ పూర్తిగా విఫలమైందని,అర్హులైన పేదలను జాబితా నుంచి తొలగించి అర్హత లేని వ్యక్తులను లిస్టులో చేర్చారని విమర్శించారు.సబ్ కలెక్టర్ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తుతో కేటాయింపులు నిర్వహిస్తూ పేదలకు అన్యాయం చేశారని మండిపడ్డారు.ఈ సందర్భంగా టీఆర్ఎస్ కౌన్సిలర్లు అడిగిన ప్రశ్నలకు అధికారులు సరైన సమాధానాలు ఇవ్వలేకపోయారని వారు పేర్కొన్నారు. డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల కేటాయింపులో జరిగిన అన్యాయంపై మానవ హక్కుల సంఘం(హెచ్ ఆర్ సీ)కి ఫిర్యాదు చేయడంతో పాటు హైకోర్టును కూడా ఆశ్రయిస్తామని తెలిపారు.పేదలకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పార్టీ పేదల తరపున పోరాటం కొనసాగిస్తుందని నాయకులు స్పష్టం చేశారు...

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; మే 13 (అఖండ భూమి న్యూస్):** సదాశివనగర్ మండలం ఉత్తనూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ బుధవారం సందర్శించి పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ, రైతుల నుండి మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు. రైతులు కేంద్రాల వద్ద ఇబ్బందులు పడకుండా అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. ప్రస్తుత ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని కొనుగోలు ప్రక్రియను ఉదయం, సాయంత్రం వేళల్లో నిర్వహించాలని తెలిపారు. కేంద్రంలో తాగునీరు, నీడ, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు మరియు ఇతర మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. రైతులు తీసుకొచ్చిన మొక్కజొన్న నాణ్యత ప్రమాణాలను పరిశీలించి, తేమ శాతం నిబంధనల ప్రకారం ఉండేలా చూడాలని తెలిపారు. కొనుగోలు అనంతరం లిఫ్టింగ్ ప్రక్రియను కూడా వేగవంతం చేసి రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే ట్రాన్స్‌పోర్ట్‌కు సంబంధించి డీఎం మార్క్‌ఫెడ్ అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేస్తూ, రవాణా ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఇప్పటికే 5 వేల క్వింటాళ్ల మొక్కజొన్నను గోదాములకు తరలించడం జరిగిందని, మిగిలిన స్టాక్‌ను వచ్చే 10 రోజుల్లో పూర్తి స్థాయిలో తరలించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అనంతరం మొక్కజొన్న తూర్పార పట్టే విధానాన్ని పరిశీలించి, నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ప్రక్రియ నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు, తూర్పార పట్టడం మరియు రవాణా ప్రక్రియలు సమన్వయంతో కొనసాగించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం లో సహకార అధికారి రామ్మోహన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# భవానిపేట్ దండాలో ఘనంగా సేవాలాల్ ప్రతిష్టాపన ఉత్సవాలు







**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; మే 13 (అఖండ భూమి న్యూస్);** కామారెడ్డి నియోజకవర్గం పాల్వంచ మండలం భవానిపేట తండాలో నిర్వహించిన శ్రీ జగదాంబ మాత, సంత్ సేవాలాల్ మహారాజ్ విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ ఇలియాస్ బుధవారం హాజరైనారు. భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా తండా ప్రజలు, యువత, మహిళలు ఘన స్వాగతం పలికి సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మొహమ్మద్ ఇలియాస్ మాట్లాడుతూ, భవానిపేట తండాలో ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమం జరగడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. సంత్ సేవాలాల్ మహారాజ్ బంజారా సమాజానికి మార్గదర్శకుడిగా నిలిచారని, ఆయన చూపిన సేవా మార్గాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. సమాజంలో ఐక్యత, సేవా భావం, పరస్పర గౌరవం ఉంటేనే అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణాభివృద్ధి, తండాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, ముఖ్యంగా పేదల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తోందన్నారు. తండా ప్రాంతాల్లో రోడ్లు, తాగునీరు, విద్య, వైద్యం వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని అన్నారు. ప్రజలు ప్రభుత్వం పట్ల నమ్మకం ఉంచి సహకరించాలని కోరారు. యువత సమాజ సేవలో ముందుండాలని, గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అన్ని వర్గాల ప్రజలు కలిసికట్టుగా ఉంటేనే సమాజం బలపడుతుందని, కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తుందని స్పష్టం చేశారు. భవిష్యత్తులో కూడా ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పల్లె రమేష్ గౌడ్, గూడెం శ్రీనివాసరెడ్డి, కామారెడ్డి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఐరేని సందీప్ కుమార్, నౌసి లాల్ నాయక్, స్థానిక సర్పంచులు, బాశెట్టి నాగరాజ్, కొయ్యల భూమయ్య, అంజయ్య, జగదం నరసింహులు గోపాల్ రెడ్డి, మజార్, ఇంతియాజ్, సమరసింహారెడ్డి, తిరుపతి గౌడ్, గంగయ్య, రాజు, రవీందర్ రెడ్డి, పెరమండ్ల నరసింహ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రాజుపేటలో 'సంకల్పం 2.0': మాదకద్రవ్యాల నిర్మూలనపై పోలీసుల గర్జన

-మహిళలు, పిల్లల రక్షణే ధ్యేయం -- సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్సై రామారావు పిలుపులి

-ఉపాధి హామీ కూలీలతో భారీ అవగాహన సదస్సు -- సామాజిక మార్పుకు శ్రీకారం






**గొలుగొండ మే 13 (అఖండ భూమి న్యూస్):** సమాజాన్ని పట్టిపీడిస్తున్న మాదకద్రవ్యాల భూతాన్ని తరిమికొట్టడమే లక్ష్యంగా గొలుగొండ మండలం రాజుపేట గ్రామంలో "సంకల్పం 2.0" కార్యక్రమం ఉత్సాహంగా నిర్వహించబడింది. గొలుగొండ ఎస్సై పి. రామారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో డ్రగ్స్, గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే భయంకరమైన దుష్పరిణామాలపై ప్రజలకు కూలంకషంగా వివరించారు. ముఖ్యంగా ఉపాధి హామీ పనులకు హాజరైన సుమారు 300 మంది కూలీలు ఈ సదస్సులో పాల్గొని, సామాజిక రుగ్మతలపై పోరాడేందుకు సిద్ధమని చాటారు. ఈ సందర్భంగా ఎస్సై రామారావు మాట్లాడుతూ, యువత తమ బంగారు భవిష్యత్తును మాదకద్రవ్యాలకు బానిసై నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. కేవలం వ్యసనాలే కాకుండా, ప్రస్తుత కాలంలో పొంచి ఉన్న సైబర్ నేరాల పట్ల కూడా గ్రామీణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. తెలియని వ్యక్తులకు వ్యక్తిగత వివరాలు, ఓటీపీలు పంచుకోవద్దని హెచ్చరించారు. మహిళలు మరియు పిల్లలపై జరుగుతున్న నేరాలను అరికట్టడం కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదని, అది ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో భాగంగా వీఆర్వో మణికంఠ మరియు గ్రామ పెద్దలు పాల్గొని చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామంలో ఏదైనా అసాంఘిక కార్యకలాపాలు జరిగినా లేదా గంజాయి రవాణా వంటి విషయాలు తెలిసినా వెంటనే పోలీసులకు సమాచారం అందించి శాంతిభద్రతల పరిరక్షణలో భాగస్వాములు కావాలని కోరారు. ప్రజల సహకారం ఉంటేనే నేరరహిత సమాజాన్ని నిర్మించడం సాధ్యమవుతుందని ఈ సందర్భంగా అధికారులు అభిప్రాయపడ్డారు. గ్రామస్తులందరూ ఏకతాటిపై నిలిచి ఈ సంకల్పానికి మద్దతు తెలపడం విశేషం.

# సుంకరపాలెం మురికి కాలువ అధ్వాన్న స్థితి



**యానం మే 13 (అఖండ భూమి న్యూస్):** సుంకరపాలెం మురికి కాలువల నిర్మాణం అస్తవ్యస్తంగా మారడం తో వ్యాపారస్తులు మరియు ఇళ్ల నుంచి వాడుక నీరు బయటకు వెళ్లే వీలు లేక నిలిచి ఉంటోంది, దీంతో తీవ్రమైన కంపు వెదజల్లుతోంది... సుంకరపాలెం బైపాస్ నుండి పంచాయతీలో రోజురోజుకు గృహ సముదాయాలు పెరుగుతున్నాయి అందుకు తగ్గట్టుగా పంచాయతీలో వసతులు సమకూరడంలేదు ప్రధానంగా మురికి కాలువల నిర్మాణాలు సక్రమంగా లేవు, ప్రస్తుత కూటమి ప్రభుత్వం కాలువల నిర్మాణంలో అంచనాలు సక్రమంగా రూపొందించుటకు కాలువలు నిర్మాణాలు చేపట్టారు,దీంతో ఎక్కడి మురికి నీరు అక్కడే నిల్వ ఉంటోంది.పాలకులు మారినా ఎంత మంది సర్పంచ్‌లు మరియు అధికారులు మారినా కాలువల పునర్‌నిర్మాణం చేపట్టక పోవడంతో నివాసితులకు అవస్థలు తప్పడంలేదు.వర్షాకాలమైతే మరీ ధారుణం,ఇంటి ముందర ఉన్న మురికినీరు ఎటూ వెళ్ళటకు వీలులేక రోజుల తరబడి నిల్వ ఉండి ఈగలు-దోమలు మరియు దుర్వాసనతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు.ఇంటి నుంచి పిల్లలు- వృద్ధులు బయటకు రావాలంటేనే జంకుతున్నారు.మిగతా రోజుల్లో కాలువల్లో చెత్తాచెదారం పేరుకుపోయి దోమలు- ఈగలు వృద్ధి చెంది డెంగ్యూ వంటి ప్రాణాంతక వ్యాధులు వ్యాప్తి చెందుతున్నాయని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. భూగర్భ కాలువల నిర్మాణంతో శాశ్వత పరిష్కారం చూపుటకు ప్రభుత్వం చర్యలు చేపట్టినప్పటికీ కొంతమంది రాజకీయ నాయకులు కూటమి ప్రభుత్వంలో ఉంటూ వ్యాపారస్తులను,నివాసిత ప్రజలను,అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని వాపోతున్నారు.ఇంటికి ప్రధాన రహదారి ఎంత అవసరమో మురికి కాలువ కూడా అంతే అవసరం,టీడీపీ ప్రభుత్వం హయాంలో సుమారు ఐదు నెలల క్రితం సిమెంటు రహదారులు నిర్మించారు..మురికి కాలువల నిర్మాణాలకు చక్కటి అవకాశం ఉంది.అన్ని వీధులలో మురికి కాలువల నిర్మాణాలు వాలుగా నిర్మించి కాలువకు అనుసంధానం చేశారు,ఇక్కడ వింత ఏమిటంటే సుంకరపాలెం బైపాస్ నుండి 500 మీటర్ల వరకు ఉన్నటువంటి నివాసితులు,వ్యాపారస్తుల వారినీరు మాత్రం రావడానికి వీలులేదని కొంతమంది స్వార్థ రాజకీయాల కోసం నిలుపుదల చేయడం జరుగుతుందని ప్రజలు వాపోయారు.కాలువ పూర్తి చేసినట్లయితే ఎక్కడా చుక్కనీరు కాలువల్లో నిలువ ఉండదని పలువురు అంటున్నారు.ఇప్పటికే ఉన్న కాలువలను పునర్నిర్మించాలని లేని చోట కొత్తగా నిర్మాణం చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.ముఖ్యంగా భూగర్భ డ్రైనేజీని చేపట్టినట్లయితే ఏ సమస్య ఉండదని మరి కొందరు అంటున్నారు.40 లక్షలతో అండర్ డ్రైనేజీ నిర్మాణం పలుమార్లు అటకెక్కిందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మురికి కాలువలను పునర్నిర్మించాలని నివాసిత ప్రజలు గత ప్రభుత్వ అధికారులను పలుమార్లు కలిసి విజ్ఞప్తి చేశారు. కానీ ఉపయోగం లేదని ప్రస్తుత కూటం ప్రభుత్వం ఆ కాలువలను నిర్మాణ పనులు చేపట్టినప్పటికీ కొంతమంది కూటమి ప్రభుత్వంలో పని చేస్తున్న నాయకులు కొంత మంది వై.ఎస్ ఆర్.సీ.పీ పార్టీ నాయకులను ప్రోత్సహిస్తూ ఈ కాలువ నిర్మాణం నిలుపదల చేయడానికి అనేక ప్రయత్నాలు చేస్తున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయని నివాసిత ప్రజలు వ్యాపారస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.ఉదాహరణకు కనకాలపేట నుండి సుంకరపాలెం ద్రాక్షారామ రహదారి పంచాయతీ పరిధిలో ఉన్న నివాసిత ప్రజల వాడేనీరు అన్నీకూడా అదే కాలువలో వెళ్ళుటకు అవకాశం ఉందని,నేషనల్ హైవే జంక్షన్ ఆంధ్ర సరిహద్దు నుండి వచ్చే నీరు మాత్రం సుంకరపాలెం గ్రామపంచాయతీ కాలువకు రావడానికి వీలులేదని అభ్యంతరాలు వ్యక్తపరిచే విధంగా కూటమి ప్రభుత్వంలో కొంతమంది నాయకులు పెత్తనం చెలాఇస్తున్నారని అట్టి వారిపై పార్టీ నాయకులు ప్రస్తుత శాసనసభ్యులు బుచ్చిరాజు, ఎంపీ, మంత్రులు, అధికారులు చర్యలు తీసుకొని ఈ కాలవ నిర్మాణ పనులు చేపట్టే విధంగా చర్యలు చేపట్టాలని నివాసిత ప్రజలు వ్యాపారస్తులు కోరారు.

# అల్మాస్ పేట అల్లర్ల కుట్రతో మరోసారి బట్టబయలైన వైసీపీ చీకటి రాజకీయం : ప్రత్తిపాటి

రాష్ట్ర అభివృద్ధిని, ప్రజల ప్రశాంతత, సంతోషాన్ని వైసీపీ భరించలేకపోతోంది...

ఎక్కడ, ఏ చిన్న అవకాశం దొరికినా, తమ రాజకీయ ప్రయోజనాలకు దాన్నెలా వాడుకోవాలా అని ఆ పార్టీనేతలు గోతికాడ నక్కల్లా ఎదురుచూస్తున్నారు....

కుట్రలు, కుయుక్తులతో కూటమి ప్రభుత్వంలో లబ్ధి పొందాలనుకోవడం...

ఎండమావులతో దాహం తీర్చుకోవడం లాంటిదేనని వైసీపీ గ్రహించాలి

కాలకేయులు, కాలనాగుల పార్టీ వైసీపీ నుంచి ప్రజల్ని, రాష్ట్రాన్ని ఎలా కాపాడాలో చంద్రబాబుకు బాగా తెలుసు : ప్రత్తిపాటి



**చిలకలూరిపేట మే 13(అఖండ భూమి న్యూస్ ):** ముఖ్యమంత్రి చంద్రబాబు తన అనుభవం, ఆలోచనలు, దూరదృష్టితో రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంతోషం.. ప్రశాంతతకు ఎలాంటి లోటూ లేకుండా చేస్తున్నారు. ఆయన సమర్థ నాయకత్వ ప్రతిభను భరించలేకనే వైసీపీ నాయకత్వం రాష్ట్రంలో అల్లర్లు, ఆందోళనలు సృష్టించాలని చూస్తోంది. కడప జిల్లా అల్మాస్ పేట అల్లర్ల కుట్రకోణం సాక్షిగా వైసీపీ చీకటి రాజకీయం మరోసారి బట్టబయలైంది. సున్నిత అంశాన్ని తమ స్వప్రయోజనాలకు వాడుకొని, రెండువర్గాల మధ్య చిచ్చురేపి లబ్ధి పొందాలని చూసిన వారు, శాంతిభద్రతలతో చెలగాటమాడే ప్రయత్నం చేసిన సంఘవిద్రోహులను ఎన్డీయే ప్రభుత్వం ఎట్టిపరిస్థితుల్లో వదిలిపెట్టదు. సమగ్ర విచారణానంతరం ఘటనకు బాధ్యులైనవారిని, వారికి సహకరించిన వారిని చట్టపరంగా, కఠినంగా శిక్షిస్తుంది. కాలకేయులు, కాలనాగుల పార్టీ వైసీపీ నుంచి రాష్ట్రాన్ని, ప్రజల్ని ఎలా కాపాడాలో ముఖ్యమంత్రి చంద్రబాబుకు బాగా తెలుసు. ప్రజల రక్షణ, రాష్ట్ర పరిరక్షణ విషయంలో ఆయన ఎన్నడూ రాజీ పడరు.

**వైసీపీ ఎంతకైనా తెగిస్తుంది అనడానికి పూర్వ కుట్రలే నిదర్శనం**

అధికారం కోసం వైసీపీ ఎంతకైనా తెగిస్తుంది అనేందుకు గొడ్డలిపోటు.. కోడికత్తి.. గులకరాయి వంటి పూర్వ కుట్ర రాజకీయాలే ప్రత్యక్ష నిదర్శనం. అధికారం కోసం పితృసమానులైన వారిని మట్టుబెట్టడం, ఆస్తికోసం కన్నపేగును, తోడబుట్టిన బంధాన్ని వేధింపులకు గురిచేయడం, పంపకాల్లో తేడాలొచ్చాయని సొంతపార్టీ వారినే కడతేర్చడాన్ని ప్రజలు చూశారు. హత్యా రాజకీయాలతో, వైసీపీది విడదీయరాని బంధం. గతంలో ఐదేళ్ల విధ్వంసంతో రాష్ట్రాన్నిసర్వనాశనం చేసి, ప్రజల్ని రోడ్లపాలు చేసినా, వైసీపీ నేతల కడుపుమంట చల్లారినట్టు లేదు. రాష్ట్రంలో ఎక్కడ, ఏ చిన్న అవకాశం దొరికినా, తమ రాజకీయ ప్రయోజనాలకు దాన్నెలా వాడుకోవాలా అని ఆ పార్టీనేతలు గోతికాడ నక్కల్లా ఎదురు చూస్తున్నారు. వారి అవినీతి మీడియా కూడా దుష్ప్రచారం తప్ప నిర్భయంగా నిజాలు చెప్పలేని దుస్థితికి దిగజారింది. చివరకు ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం తీసుకునే పారదర్శక నిర్ణయాలపై కూడా దుమ్మెత్తిపోయడమే పనిగా పెట్టుకుంది. కూటమిపాలనలో కుట్రలు, కుయుక్తులతో లబ్ధి పొందాలనుకుంటున్న వైసీపీ నేతల ఆశలు.... ఎండమావులతో దాహం తీర్చుకోవడం లాంటివే. అవి ఎప్పటికీ నెరవేరవు.. వారి క్రిమినల్ పాలిటిక్స్ రాష్ట్రంలో పనిచేయవు. ప్రజలు నేరాలు, ఘోరాల పార్టీ అయిన వైసీపీ కుటిల రాజకీయాలపై అన్నివేళలా అప్రమత్తంగా ఉండాలి." అని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు బుధవారం ఒక ప్రకటనలో సూచించారు.

# తాళ్లూరు లిఫ్ట్ పనులకు 19న మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా శంకుస్థాపన

52 కోట్లతో పునరుద్ధరణ, జూలై 20కల్లా పూర్తి చేసి ఖరీఫ్‌కు నీరందించే లక్ష్యం

రూట్ మ్యాప్ పరిశీలించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, ఇరిగేషన్ ఈ ఈ రాజేశ్వరరావు, డి.ఎస్.పి ఏబిజె తిలక్, సి ఎ తిరుపతిరావు





**కాకినాడ జిల్లా జగ్గంపేట మే 13 (అఖండ భూమి న్యూస్):** గండేపల్లి మండలం తాళ్లూరు గ్రామంలో దశాబ్దాలుగా రైతుల ఎదురుచూపులకు తెరపడనుంది. తాళ్లూరు పుష్కర ఎత్తిపోతల పథకం పునరుద్ధరణ పనులకు ఈ నెల 19న రాష్ట్ర మానవ వనరులు, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా శంకుస్థాపన జరగనుంది. ఈ విషయాన్ని జగ్గంపేట ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ బుధవారం తెలిపారు. శంకుస్థాపనకు సంబంధించిన రూట్ మ్యాప్, ఏర్పాట్లను ఆయన ఇరిగేషన్ ఈ ఈ రాజేశ్వరరావు పెద్దాపురం డి.ఎస్.పి ఏ బి జె తిలక్, సర్కిల్ ఇన్స్పెక్టర్ తిరుపతిరావు అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

**ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ:** గత వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా తాళ్లూరు లిఫ్ట్ సుమారు ఆరు సంవత్సరాలుగా మూలనపడి రైతులకు తీవ్ర నష్టం కలిగించిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లడం జరిగింది. ఆయన సానుకూలంగా స్పందించి, రెండో ఏడాదిలోనే 52 కోట్ల రూపాయలతో లిఫ్ట్ పునర్ వ్యవస్థీకరణకు కేబినెట్‌లో ఆమోదం తెలిపారని తెలిపారు. నిధులు మంజూరు, టెండర్ ప్రక్రియ పూర్తయ్యాయని, పనులు దక్కించుకున్న మెగా కంపెనీ ప్రతినిధులతో సాంకేతిక అంశాలపై చర్చించి పనులు వేగవంతం చేసేలా ఆదేశాలు ఇచ్చామన్నారు.

**జూలై 20కల్లా పూర్తి:** శంకుస్థాపన అనంతరం పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టి, రాబోయే ఖరీఫ్ సీజన్ జూలై 20వ తేదీకల్లా పూర్తి చేసి తాళ్లూరు, చుట్టుపక్కల గ్రామాల రైతుల పొలాలకు నీరందించేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే వెల్లడించారు. శంకుస్థాపన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన నాయకులు, కార్యకర్తలు, ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పుష్కర ప్రాజెక్టు కమిటీ చైర్మన్ అడబాల భాస్కరరావు, వివిధ కార్పొరేషన్ డైరెక్టర్ లు పోతుల మోహనరావు, కొత్త కొండబాబు, జీను మణి బాబు, కందుల చిట్టిబాబు, జాస్తి వసంత్, రేఖ బుల్లి రాజు, ఉప్పలపాటి బుల్లెబ్బు, యర్రంశెట్టి బాబ్జి, బస్వా చినబాబు, ఇరిగేషన్ అధికారులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీ పటిష్టానికి కృషి చేయాలి


రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకుడు మహమ్మద్ ఇలియాస్..





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; మే 13 (అఖండ భూమి న్యూస్);** గ్రామీణ ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీ అధిష్టానికి పాల్వంచ మండలం కాంగ్రెస్ పార్టీ కృషి చేయాలని రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకుడు మహమ్మద్ ఇలియాస్ అన్నారు. బుధవారం పల్లె రమేష్ గౌడ్ గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ బూతు స్థాయి నుండి బలోపేతం చేయడానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వారికి పూర్తిస్థాయిలో అవగాహన కల్పించే విధంగా కార్యకర్తలు పని చేయాలని అన్నారు. మరోసారి వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించే విధంగా గ్రామస్థాయి నుండి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరు ముందుండి పనిచేయాలని సూచించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రమేష్ గౌడ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సమరసింహారెడ్డి, భాషెట్టి నాగరాజ్, ఆయా గ్రామాల సర్పంచ్లను శాలువాలతో సన్మానించారు. అనంతరం మండల కాంగ్రెస్ తరపున వీడియోస్ ను, గూడెం శ్రీనివాసరెడ్డిని, ఐరేని ఆనంద్, కాదు కాదు రాజు భాయ్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు నవసిలాల్ , మజీద్ భాయ్, భూమయ్య, ముత్తయ్య గారి గోపాల్ రెడ్డి, బాసెట్టి సత్యం, మల్లెపూల శ్రీకాంత్ గౌడ్, ఆయా గ్రామాల సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ జెడ్పిటిసి సభ్యుడు తీగల తిరుమల గౌడ్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; మే 13 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా బీబీపేట మండలంలోని గొట్టుముక్కల గ్రామానికి చెందిన బోనాల లక్ష్మీ రాములు కుమారుడు శ్రావణ్ కుమార్- స్వాతి ల వివాహం జరిగింది. బుధవారం బిబిపేట మండల కేంద్రంలోని ఫంక్షన్ హాల్ జరిగిన వివాహ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను మాజీ జెడ్పిటిసి సభ్యుడు తీగల తిరుమల్ గౌడ్ ఆశీర్వదించారు. కార్యక్రమంలో జర్నలిస్టులు భూపాల్ రాహుల్, ఏర్వా వేణుమాధవ్ దేవోల్ల రాములు, తదితరులు పాల్గొన్నారు.

## పాలచర్ల అనంతలక్ష్మి దివంగతికి సంతాపం తెలిపిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, నాగేంద్ర చౌదరి కుటుంబానికి పరామర్శ





**కాకినాడ జిల్లా జగ్గంపేట మే 13 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట గ్రామానికి చెందిన ప్రముఖ ఆధ్యాత్మిక, సామాజిక సేవా తత్పరురాలు, అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ సభ్యులు పాలచర్ల నాగేంద్ర చౌదరి మాతృమూర్తి అనంతలక్ష్మి మే 6, 2026 బుధవారం ఉదయం శివైక్యం చెందారు. జగ్గంపేటలోనిపాలచర్ల నివాసానికి వెళ్లి స్థానిక ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు సభ్యులు, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు జ్యోతుల నెహ్రూ పాలచర్ల వారి నివాసానికి చేరుకొని అనంతలక్ష్మి గారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం నాగేంద్ర చౌదరి ని ఆయన భార్య భారతిని ఆయన తండ్రి చౌదరిని కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. పాలచర్ల అనంతలక్ష్మి సేవలను స్మరించుకుంటూ, ఆమె మృతి పాలచర్ల కుటుంబానికి తీరని లోటని వారి పవిత్ర ఆత్మకు భగవంతుడు శాంతి చేకూర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, పాండ్రంగి రాంబాబు, దేవరపల్లి మూర్తి, దాపర్తి సీతారామయ్య, పిలా మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## శాశ్వత తాగునీటి పరిష్కారానికి కృషి చేస్తాం నాబార్డ్ సెంట్రల్ టీం.నారాయణ



**పత్తికొండ మే 13 (అఖండ భూమి న్యూస్):** శాశ్వత తాగునీటి పరిష్కారానికి కృషి చేస్తామని నాబార్డ్ సెంట్రల్ టీం.నారాయణ అన్నారు ఈ ఏడాది ఎండ తీవ్రత ఎక్కువ ఉండడంతో తాగునీటి కొరత తీవ్రత ఉన్న గ్రామాలను నాబార్డు సెంట్ర ల్ టీమ్ నారాయణ ఆర్డబ్ల్యూఎస్ డీఈ ఆధ్వర్యంలో బుధవారం పతికొండ మం డల పరిధిలోని నలకదొడ్డి,అట్టికలగుం డు,దేవనబండ, గ్రామాలను నాబార్డ్ టీ మ్ పంచాయతీ కార్యదర్శిలతో కలిసి గ్రామాలను పర్యటించారు.అందులో భాగంగానే నలకదొడ్డి గ్రామంలో టిడిపి గ్రామ అధ్యక్షుడు బత్తిన రాజశేఖర్ ఆ ధ్వర్యంలో నాబార్డు సెంటర్ టీం కలిసి గ్రామంలో ఎలాంటి నీటి కొరత లేకుండా అటికలగుండు,నలకదొడ్డి గ్రామపంచా యతీని పూర్తిస్థాయిలో పర్యవేక్షించి నా బార్డ్ నిధుల ద్వారా ఎలాంటి నీటి కొర త లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు కావున గ్రామ ప్రజలంతా కూడా సహక రించాలని కోరారు,సెంట్రల్ టీంతో పా టు గ్రామ టిడిపి నాయకులు రాజారెడ్డి ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన అభయ అంజనేయ స్వామి దే వాలయ ప్రారంభోత్సవానికి హాజరైన. మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి







**పత్తికొండ మే 13 (అఖండ భూమి న్యూస్):** పత్తికొండ మండలం జూటూరు గ్రా మంలో నూతనంగా నిర్మించిన శ్రీ అభ య ఆంజనేయస్వామి దేవాలయ ప్రా రంభోత్సవ కార్యక్రమానికి బుధవారం పత్తికొండ మాజీ ఎమ్మెల్యే,నియోజకవర్గ కోఆర్డినేటర్ కంగాటి శ్రీదేవమ్మ హజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ మండగిరి గ్రామంలో నూతనంగా నిర్మించిన అభయ ఆంజనేయస్వామి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారో గ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.అలాగే సకాలంలో స మృద్ధిగా వర్షాలు కురిసి రైతన్నల పంట లు బాగా పండాలని, గ్రామాల్లో శాంతి సౌభ్రాతృత్వాలు నెలకొనాలని ప్రార్థించా రు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,దేవాలయ కమిటీ సభ్యులు,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొ న్నారు.

## ఎన్ఎమ్ఎమ్ఎస్ యాప్‌గురించి మేట్‌లకు అవగాహన



**పుల్లల చెరువు మే 13 (అఖండ భూమి న్యూస్):** పుల్లలచెరువు మండలంలోని చాపల మడుగు గ్రామంలో ఉపాధి హామీ పథకంలో అవకతవకలు జరుగుతున్నాయంటూ గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.కొంతమంది కూలీలకు మేట్‌గా వ్యవహరిస్తున్న వ్యక్తిలు, పనికి రాని వారి ఫోటోలను కూడా ఎన్ఎమ్ఎమ్ఎస్ యాప్‌లో అప్‌లోడ్ చేస్తున్నాడని ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై చాపలమడుగు పంచాయతీ ఫీల్డ్ అసిస్టెంట్ గా పని చేస్తున్నా వెంకటేశ్వర్ రెడ్డి బుధవారం మేట్‌గా పనిచేస్తున్నటువంటి అందరికీ అర్థం అయ్యేలా ఉపాధి హామీ పని గురించి ఎన్ఎమ్ఎమ్ఎస్ యాప్‌లో ఫోటో అప్‌లోడ్ గురించి మేట్లు అందరికీ అవగాహన కలిగించారు. ఈ విషయంలో అన్యాయం లేకుండా న్యాయంగా పనిచేయాలని అందరినీ హెచ్చరించారు .. ఉపాధి కూలీలందరికీ కచ్చితంగా పనిముట్లు తెచ్చుకోవాలని హెచ్చరించారూ..

అఖండ భూమి

గురువారం 14-05-2026

# బలిజలకు ప్రాధాన్యం కల్పించాలి

కాపునాడు జిల్లా అధ్యక్షుడు ఇటికింటి మహేష్



**అనంతపురం ( ఎబి నెట్వర్క్ ) మే 13 (అఖండ భూమి న్యూస్):** ఉమ్మడి అనంతపురం జిల్లాలో బలిజలకు ప్రాధాన్యం కల్పించాలని కాపునాడు శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షుడు ఇటికింటి మహేష్ కూటమి ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకృష్ణదేవరాయల జయంతిని అధికారికంగా నిర్వహించాలని రాయలసీమ బలిజలకు ప్రత్యేక బలిజ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో గతంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఒక్క స్థానం కూడా మీరూ, వీరూ మీరు బలిజలకు అవకాశం కల్పించలేదు దీని దృష్టిలో పెట్టుకొని స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక అవకాశం కల్పించాలని కోరారు. అనంతపురం జిల్లా మరియు సత్యసాయి జిల్లాలలో బలిజ భవన్ కు రెండు జిల్లాల్లోనూ రెండు ఎకరాల స్థలం మరియు వాటి నిర్మాణం కోసం రెండు కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేయాలన్నారు. రాయలసీమలో బలిజలను నిరుపేదల ఎక్కువ ఉండడం వల్ల బలిజలను బీసీల్లో చేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి బలిజలు కీలకపాత్ర పోషించారని న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆయన కూటమి ప్రభుత్వాన్ని కోరారు.

# నాతవరం జనసేన కార్యాలయంలో జనవాణి కార్యక్రమం



**నాతవరం మే 13 (అఖండ భూమి న్యూస్):** నాతవరం జనసేన పార్టీ కార్యాలయంలో బుధవారం జనవాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజల నుంచి ఫిర్యాదులు వినతులు స్వీకరించారు. అనంతరం సూర్యచంద్ర మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో అధికంగా భూసమస్యలు, విద్యుత్, శానిటేషన్ తదితర సమస్యలపై 11 వినతులు వచ్చాయని తెలిపారు. వచ్చిన సమస్యలన్నిటిని సంబంధిత అధికారులకు తెలియజేసి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.మండలంలోని సరుగుడు పంచాయతీ రామన్నపాలెంలో నివాసం ఉంటున్న మహిళ తాను ఉంటున్న ఇంటిని ఖాళీ చేయాలని కొందరు ఒత్తిడి చేస్తున్నారని, దీనిపై న్యాయం చేయాలని వినతిపత్రం అందజేశారన్నారు. అలాగే చమ్మచింతకు చెందిన వరలక్ష్మీ తన తల్లికి సంబంధించి భూమిలోకి తాను వెళ్లకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొంది. దీనిపై తహశీల్దార్ మాట్లాడినట్లు తెలిపారు. వచ్చిన ప్రతీ వినతికి న్యాయం చేస్తానని చెప్పారు. జనసేన పార్టీ అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజాసమస్యల పరిష్కారంలో జనసేన పార్టీ ఎప్పుడు ముందుంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాతవరం మండల అధ్యక్షులు వెలగల వెంకటరమణ, గొలుగొండ మండల అధ్యక్షులు గండెం దొరబాబు, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు బొడ్డు సూరిశేఖర్ తదితరులు పాల్గన్నారు.

# మండల విద్యా కేంద్రానికి చేరుకున్న పాఠ్యపుస్తకాలు

ఎంఈఓ 2 కామారెడ్డి వరహాలు బాబు



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం మే 13 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల తో పాటు సకాలంలో పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయడానికి ముందస్తుగా ప్రభుత్వం చొరవతో నాతవరం మండలానికి చేరుకున్న పాఠ్యపుస్తకాలు మొదట విడతగా 16500 పుస్తకాలు బుధవారం నాతవరం మండల విద్యాశాఖ కార్యాలయానికి రావడం జరిగింది వీటిని ఎంఆర్సి సిబ్బంది మండల విద్యాశాఖ టు అధికారి సమకూర్చుకున్నారు ఈ కార్యక్రమంలో విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు

# దివంగత తెలుగు రైతు మండల అధ్యక్షులు చిట్యాల అప్పారావు కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**కాకినాడ జిల్లా, గండేపల్లి, మే 13 (అఖండ భూమి న్యూస్):** గండేపల్లి మండల తెలుగు రైతు అధ్యక్షులుగా సేవలందించిన నీలాద్రి రావుపేటకు చెందిన సీనియర్ టీడీపీ నాయకులు చిట్యాల అప్పారావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం విదితమే. ఈ విషయం తెలుసుకున్న తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యులు, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ బుధవారం వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. దివంగత అప్పారావు కుమారుడు, టీడీపీ నాయకులు చిట్యాల బాబ్జి, కోడలు, మాజీ ఎంపీటీసీ చిట్యాల గీతతో పాటు కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అప్పారావు గారి సేవలు, పార్టీకి ఆయన చేసిన కృషిని ఎమ్మెల్యే ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. పార్టీ ఎల్లప్పుడూ కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్, గండేపల్లి మండల టీడీపీ అధ్యక్షులు పోతుల మోహనరావు, జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు కందుల చిట్టిబాబు, టీడీపీ నాయకులు దార బల్ల సద్గురు మూర్తి, నక్క కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మట్టపల్లి ఆర్యవైశ్య సత్రం ప్రధాన కార్యదర్శిగా ప్రమాణ స్వీకారం చేసిన కొత్త విశ్వనాథం



**మాచవరం మే 13 (అఖండ భూమి న్యూస్):** మట్టపల్లి లక్ష్మీ నరసింహ స్వామి క్షేత్రంలో కొలువై ఉన్న ఆర్యవైశ్య నిత్య అన్నదాన సత్రం కట్టడి సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు ఇటీవల ఎన్నికల్లో విజయం సాధించిన పిడుగురాళ్లపట్నానికి చెందిన ఆర్యవైశ్య సత్రం ప్రధాన కార్యదర్శి కొత్త విశ్వనాథం మరియు ఉపాధ్యక్షులు చీదెళ్ల లక్ష్మీనారాయణ డోకీపర్తి ఏడుకొండలు సహాయ కార్యదర్శి ఇమ్మిడిశెట్టి సంపూర్ణ రావు లను ఆంధ్రప్రదేశ్ కన్వీనర్ హోదాలో భవనాసి ఎల్లారావు ప్రమాణ స్వీకారం చేయించారు ఈ కార్యక్రమానికి మాజీ సత్రం అధ్యక్షులు మాసెట్టి బుజ్జి వాణిజ్య విభాగ రాష్ట్ర కార్యదర్శి కనిగిరి శ్రీనివాసరావు పిడుగురాళ్ల మాచవరం దాచేపల్లి మాచర్ల దుర్గి గురజాల మండలాల ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు

# మాచవరం జై భీమ్ టీం ను అభినందించిన ఎస్సై పవన్ కుమార్



**మాచవరం మే 13 (అఖండ భూమి న్యూస్):** మాచవరంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీల్లో మాచవరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎస్సీ కాలనీకి చెందిన జై భీమ్ క్రికెట్ టీం రాష్ట్రస్థాయిలో నాలుగో స్థానం సాధించింది. ఈ సందర్భంగా ఎస్సై పవన్ కుమార్ జై భీమ్ అభినందించారు మునుముందు రాష్ట్ర స్థాయి క్రీడల్లో పాల్గొని మొదటి స్థానం సాధించాలని ఈ సందర్భంగా క్రీడాకారులకు సూచించారు ఈ కార్యక్రమంలో జై భీమ్ క్రికెట్ టీం మరియు కాలనీ పెద్దలు శౌరి బాబు మద్దు కోటేశ్వరరావు మాజీ సర్పంచ్ రాగిడి నరేష్ కాలనీవాసులు పాల్గొన్నారు అనంతరం జై భీమ్ టీంకు షీల్డ్ నగదు అందజేశారు

# దేవనకొండ నూతన ఎంఆర్వోగా బాధ్యతలు స్వీకరించిన వైకే రామేశ్వర్ రెడ్డి



**దేవనకొండ, మే 13 (అఖండ భూమి న్యూస్):** దేవనకొండ మండల నూతన తహసీల్దార్ (ఎంఆర్వో)గా వైకే రామేశ్వర్ రెడ్డి మంగళవారం అధికారికంగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, కార్యాలయ సిబ్బంది ఆయనకు ఘనస్వాగతం పలికి, పుష్పగుచ్చాలతో శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంఆర్వో రామేశ్వర్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ.. మండల ప్రజలకు పారదర్శకమైన మరియు జవాబుదారీతనంతో కూడిన సేవలను అందించడమే తన ప్రథమ ప్రాధాన్యత అని పేర్కొన్నారు. ముఖ్యంగా భూ వివాదాలు, ఆదాయ ధృవీకరణ పత్రాలు, పట్టాదారు పాస్‌బుక్కుల జారీ వంటి అంశాల్లో ఎటువంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

**పత్రికా ప్రకటనలోని ముఖ్యాంశాలు:**

**త్వరితగతిన సమస్యల పరిష్కారం:** రెవెన్యూ శాఖకు సంబంధించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తామని చెప్పారు.

**సంక్షేమ పథకాల అమలు:** ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకం అర్హులైన ప్రతి లబ్ధిదారునికి చేరేలా కృషి చేస్తామన్నారు.

**సిబ్బందికి ఆదేశాలు:** కార్యాలయానికి వచ్చే ప్రజలతో మర్యాదగా ప్రవర్తించాలని, పనుల నిమిత్తం వచ్చే వారిని ఇబ్బంది పెట్టకుండా సకాలంలో సేవలు అందించాలని సిబ్బందిని ఆదేశించారు.

**రైతు సంక్షేమం:** రైతులు ఎదుర్కొంటున్న రెవెన్యూ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని వెల్లడించారు.

కార్యాలయంలో క్రమశిక్షణ, పారదర్శకతకు పెద్దపీట వేస్తానని, ప్రజల విశ్వాసాన్ని పొందేలా పనిచేస్తానని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ సిబ్బంది మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు

# దొంగతనాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

యర్రగొండపాలెం ఎస్సై దేవ కుమార్

**యర్రగొండపాలెం మే 13 (అఖండ భూమి న్యూస్):** ప్రజలు చోరీలబారినపడకుండా అప్రమత్తంగా ఉండాలని యర్రగొండపాలెం ఎస్సై దేవ కుమార్ అన్నారు. బుధవారం విలేఖరులతో మాట్లాడుతూ యర్రగొండపాలెం మండలంలోని అన్ని గ్రామాల్లో ఇళ్లు,వ్యాపార దుకాణాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. వేసవిలో ఇళ్ల వద్ద చోరీలకు అవకాశం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. చాలా చోట్ల మహిళలు మోసగాళ్ల చేతిలో సునాయాసంగా మోసపోయి బంగారు నగలు పోగొట్టు కుంటున్నారని తెలిపారు. అలాంటి వారి పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. ముఖ్యంగా వేసవిలో రాత్రుల్లో చల్లని గాలి కోసం ఆరు బయట,మిద్దెలపై పడుకునే ముందు ఇళ్లకు తలుపులు వేసి తాళాలు వేసుకోవాలన్నారు.వేసవి సెలవులకు ఇంటిల్లపాది బంధువుల ఇళ్లకు,యాత్రలకు,దేవాలయాల సందర్శనకు వెళ్లినప్పుడు ఇరుగుపొరుగు వారికి చెప్పి ఇంటిని ఓ కంట కనిపెట్టాలని అభ్యర్థించాలని చెప్పారు. బయటకు వెళ్లేటప్పుడు ఇంట్లో బంగారం,డబ్బులు పెట్టి వెళ్లొద్దని వివరించారు. బ్యాంక్ లాకర్లలో పెట్టుకోవాలన్నారు. లేదా నమ్మకమైన వ్యక్తుల వద్ద భద్రపరచుకోవాలని సూచించారు. ఊరికి వెళితే ప్రధాన ద్వారానికి వేసే తాళాలు బయటకు కనబడకుండా జాగ్రత్తపడాలని తెలిపారు. ఇంటి ముందు లైటు వెలిగేలా ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. ఇంటికి ప్రహరీ ఉంటే ఆ గేటుకు తాళం వేసుకోవాలని తెలిపారు. వారం, అంతకు మించి దూరప్రాంతాలకు వెళుతున్నప్పుడు స్థానిక పోలీసులకు ఇంటి అడ్రస్, ఫోన్ నంబరు తెలియజేయాలన్నారు. రాత్రి సమయాల్లో ఇళ్ల ముందు ఉంచే ద్విచక్ర వాహనాలకు వీల్ లాక్ ను వేసుకోవాలని తెలిపారు. ఎప్పుడూ హ్యాండిల్ లాక్ వేసే అలవాటు చేసుకోవాలని చెప్పారు. చైన్ స్నాచింగ్ విషయంలో మహిళలు మరీ అప్రమత్తంగా ఉండాలన్నారు. మహిళలు సాధ్యమైనంత వరకు నిర్జన ప్రదేశాల్లో ఒంటరిగా నడిచి వెళ్లకూడదని వివరించారు. వాకింగ్ కు వెళ్లేటప్పుడు మహిళలతో కలిసి వాకింగ్ చేయాలన్నారు. నడిచి పెళ్లేటప్పుడు మెడలో నగలు పైకి కనిపించకుండా చీరకొంగును కప్పుకోవాలని తెలిపారు. అసలు బంగారు నగలు వేసుకుని వెళ్లకపోవడం మంచిదని సూచించారు. మోటారు సైకిళ్లపై ఎవరైనా అనుమానాస్పదంగా తిరుగుతుంటే తక్షణమే పోలీస్టేషన్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలని ఎస్సై కోరారు.



# రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీల్లో పిన్నెల్లి రమేష్ టీం మొదటి స్థానం




**మాచవరం మే 13 (అఖండ భూమి న్యూస్):** మాచవరం ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీల్లో మాచవరం మండలం పిన్నెల్లి గ్రామానికి చెందిన రమేష్ క్రికెట్ టీం మొదటి స్థానంలో నిలిచారు అలాగే మాచవరం షేక్ అబ్దుల్లా క్రికెట్ టీం రెండో స్థానంలో రాగా, మాచవరం ఫ్రెండ్స్ యూత్ మూడో స్థానంలో నిలిచారు అలాగే జై భీమ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎస్సీ కాలనీకి చెందిన జై భీమ్ టీం నాలుగో స్థానం సంపాదించారు మ్యాన్ ఆఫ్ ది సిరీస్ రాగిడి కిరణ్ కు దక్కింది. క్రికెట్ పోటీల్లో గెలుపొందిన పిన్నెల్లి రమేష్ క్రికెట్ టీంకు 50 వేల రూపాయల నగదు మరియు షీల్డ్ అందజేశారు వీటిని తిరుమల తిరుపతి దేవస్థాన పాలకమండలి సభ్యులు మాజీ ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి స్పాన్సర్ చేశారు. అలాగే రెండో బహుమతిని పిడుగురాళ్ల మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ షేక్ అబ్దుల్లా 30 వేల రూపాయలు నగదు సీట్లు అందజేశారు. మూడో బహుమతి ప్రముఖ చిల్లీస్ వ్యాపారి చిట్టిప్రోలు నరసింహారావు 20 వేల రూపాయల నగదు షీల్డ్ అందజేశారు. నాలుగో బహుమతిని గుండా చిన్ని కుమారుడు పవన్ కుమార్ పదివేల రూపాయల నగదు సీల్డ్ అందజేశారు ఈ బహుమతులను మాచవరం మాజీ సర్పంచ్ మరియు ఎంపీటీసీ డాక్టర్ నర్సింహారావు హిందీ ఉపాధ్యాయులు వీరేశ్వర రావు మాచవరం ఎస్సై పవన్ కుమార్ ఫ్రెండ్స్ యూత్ ఆర్గనైజేషన్ సభ్యులు గ్రామ పెద్దలు యూత్ నాయకులు అందజేశారు

# మాచవరంలో గ్యాస్ సక్రమంగా పంపిణీ చేస్తున్నారు. తహసిల్దార్ నాగమల్లేశ్వరరావు. డిటి స్రవంతి





**మాచవరం మే 13 (అఖండ భూమి న్యూస్):** మాచవరం మండలంలో గ్యాస్ వినియోగదారులకు హెచ్పీ గ్యాస్ యాజమాన్యం సకాలంలోనే గ్యాస్ పంపిణీ చేస్తున్నారని మాచవరం మండల తహసిల్దార్ నాగమల్లేశ్వరరావు సివిల్ సప్లై డిటి కీర్తిసుదాస్ స్రవంతి అన్నారు. బుధవారం మాచవరంలోని గ్యాస్ వినియోగదారులను నేరుగా కలిసి వారికి డెలివరీ అవుతున్న విధానం గురించి తెలుసుకున్నారు. ఇటీవల గ్యాస్ కొరత సందర్భంగా ఇబ్బందులు వచ్చాయని అయితే ప్రస్తుతం సకాలంలోనే గ్యాస్ కంపెనీ అవుతుందని నేరుగా వినియోగదారులు అధికారులకు తెలిపారు. గ్యాస్ వినియోగదారులు ప్రభుత్వ ధర 952 మాత్రమే చెల్లించాలని అదనంగా చెల్లించాల్సిన అవసరం లేదని అన్నారు. గ్యాస్ బుక్ చేసుకున్న వారికి నాలుగైదు రోజుల్లోనే డెలివరీ ఇస్తున్నామని గ్రామాల్లో ఇబ్బందులు ఉన్న రహదారుల్లో నేరుగా బండి వద్దకు వచ్చి తీసుకుంటున్నారు అన్నారు. గ్యాస్ సరఫరాలోఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల చర్యలు చేపడుతున్నామని సంబంధిత హెచ్.పీ గ్యాస్ మేనేజర్ కోటేశ్వరావు తో మాట్లాడి సమస్యలను వెంటనే పరిష్కరిస్తున్నామని రెవిన్యూ అధికారులు అన్నారు

# నేడు ఆకు రాజు పల్లి ప్రసన్నాంజనేయ స్వామి వారి జయంతి




**మాచవరం మే 13 (అఖండ భూమి న్యూస్):** మాచవరం మండలం ఆకు రాజు పల్లి ప్రసన్నాంజనేయ స్వామి వారి జయంతి వేడుకలు గురువారం అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు జయంతి వేడుకల కమిటీ మరియు దేవాలయ అభివృద్ధి కమిటీ తెలిపారు. ఉదయం నుంచి స్వామివారి దర్శనం ఉంటుందన్నారు. దేవాలయ ప్రాంగణంలో ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయన్నారు. మాచవరం ఆర్యవైశ్య సంఘం వారి ఆధ్వర్యంలో భక్తులకు పలు రకాల ఆల్పాహారాలను అందజేయనున్నారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి దేవాలయ ప్రాంగణంలో భక్తులకు పెద్ద ఎత్తున అన్న ప్రసాదాన్ని అందించనున్నట్లు కమిటీ వారు తెలిపారు. ఈ జయంతి వేడుకలకు ఈ ప్రాంత భక్తులే కాకుండా పలు దూర ప్రాంతాల నుంచి కూడా ప్రతి ఏటా వేలాది సంఖ్యలో భక్తులు హాజరై మొక్కుబడులను పూజా కార్యక్రమాలను నిర్వహిస్తారు. కొత్తపాలెం గ్రామస్తులు ప్రత్యేక ప్రభలను ఏర్పాటు చేసి ఊరేగింపుగా దేవస్థానానికి చేరుకుంటారు

# ప్రధాని మోదీ కాన్వాయ్‌లోని వాహనాల తగ్గింపు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి;. మే 13 (అఖండ భూమి న్యూస్):** కేవలం రెండు వాహనాల్లోనే మోదీ ప్రయాణం ఇంధన ఆదా చర్యల్లో భాగంగా నిర్ణయంప్రధాని పిలుపుతో కాన్వాయ్‌లోని.. కార్ల సంఖ్యను తగ్గించుకున్న కేంద్రమంత్రులు దేశంలో ఇంధన పొదుపు మరియు సుస్థిరతను ప్రోత్సహించే చర్యల్లో భాగంగా, ప్రధాని నరేంద్ర మోదీ తన కాన్వాయ్‌ను గణనీయంగా తగ్గించారు. ఢిల్లీలో ప్రయాణించేటప్పుడు ఆయన సాధారణంగా 12-15 వాహనాలతో ఉండే కాన్వాయ్‌కు బదులుగా, కేవలం రెండు వాహనాలను మాత్రమే ఉపయోగిస్తున్నారు.

# రేపటి నుంచి శుభకార్యాలకు బ్రేక్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; మే 13 (అఖండ భూమి న్యూస్):** శుభకార్యాలకు 36 రోజుల పాటు బ్రేక్ పడనుంది. ఈ నెల 18 నుంచి వచ్చేనెల జూన్ 18 వరకు అధిక జ్యేష్ఠ మాసం(మూఢమి) కావడంతో వివాహాలకు బ్రేక్ పడనుంది. ఈ క్రమంలో ఈనెలలో ఆఖరి ముహూర్తమైన 13న పెద్ద ఎత్తున పెళ్లిళ్లు జరగనున్నాయి. మళ్లీ జూన్ 19 నుంచి వివాహాధి శుభకార్యాలు ప్రారంభం కానున్నాయి.

అఖండ భూమి

గురువారం 14-05-2026

## బాదం నూనె కొనే ముందు ఇవి తెలుసుకోండి.. లేకుంటే రిస్కులో పడుతారు..!



ఈ నూనెలో కొన్ని పదార్థాలు ఉంటాయి. అవి కొందరి చర్మానికి పడవు. ఈ నూనె రాసినప్పుడు చర్మం దురద పెట్టడం, ఎర్రగా అవ్వడం, వేడిగా అనిపించడం వంటి ఇబ్బందులు రావచ్చు. సున్నితమైన చర్మం లేదా అలర్జీలు ఉన్నవారికి ఇది అంత మంచిది కాదు. కాబట్టి బాదం నూనె వాడేటప్పుడు మీ చర్మం రకం ఏంటో తెలుసుకోని వాడడం చాలా ముఖ్యం. ఆయిలీ స్కిన్ ఉన్నవారికి బాదం నూనె సరిగ్గా సెట్ అవ్వదు. ఈ నూనె వాడిన తర్వాత మొటిమలు వచ్చే అవకాశాలు ఎక్కువ. ముఖం మీద నూనె ఉండటం వల్ల మురికి పేరుకుపోయి ఇలాంటి సమస్యలు వస్తాయి. కాబట్టి ఆయిలీ చర్మం ఉన్నవారు ఈ నూనె వాడే ముందు జాగ్రత్తగా ఉండాలి. కొందరికి బాదం నూనెలోని పదార్థాలు పడవు, దీనివల్ల అలర్జీ వస్తుంది. అలర్జీ వస్తే ముఖం ఎర్రగా మారడం, దురదతో పాటు వాపు రావడం సాధారణంగా జరుగుతుంది. అలాంటప్పుడు వెంటనే నూనె వాడటం ఆపేయాలి. మొదట కొంచెం నూనెను చిన్న చోట రాసి పరీక్షించి చూడటం మంచిది. బాదం నూనె వాడితే కొందరి ముఖంపై ఉండే సహజమైన మెరుపు తగ్గిపోయినట్లు అనిపిస్తుంది. ముఖం కొంచెం జిడ్డుగా, బరువుగా అనిపించవచ్చు. ఇది ముఖం అందాన్ని తగ్గించి.. చర్మం చిరాకుగా కనిపించేలా చేస్తుంది. అందుకే ఈ నూనెను ముఖంపై ఎక్కువగా రాయకూడదు. ఎండ ఎక్కువగా ఉన్నప్పుడు ఈ నూనె రాసుకొని బయటికి వెళ్తే చర్మం మీద మచ్చలు, రంగు మారడం వంటివి జరగవచ్చు. దీనివల్ల చర్మం వేరేలా కనిపిస్తుంది. ఈ సమస్య రాకుండా ఎండలో వెళ్లేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలి.

### గుర్తుంచుకోవాల్సిన విషయాలు

మీ చర్మం రకం తెలుసుకోండి.. మీకు బాదం నూనె సరిపోతుందా లేదా అని ముందుగా తెలుసుకోవాలి. సున్నితమైన లేదా ఆయిలీ చర్మం ఉన్నవారు డాక్టర్‌ను అడిగి సలహా తీసుకోవడం మంచిది.

తక్కువగా వాడండి.. నూనెను కొద్దిగానే రాయాలి. ఎక్కువగా రాస్తే చెడు ప్రభావాలు వచ్చే అవకాశం ఉంది.

అలర్జీ పరీక్ష.. కొత్తగా ఈ నూనె వాడే ముందు చేతిపై కొంచెం రాసి చూడండి. దురద లేదా ఎర్రదనం లేకపోతేనే వాడండి.

మంచి నూనెను ఎంచుకోండి.. మార్కెట్లో చాలా రకాల బాదం నూనెలు ఉంటాయి. వాటిలో మంచి నాణ్యత ఉన్న నూనెనే వాడాలి.

ఎండలో జాగ్రత్త.. నూనె రాసిన తర్వాత ఎండలో ఎక్కువగా తిరగకూడదు.

బాదం నూనె చర్మానికి తేమను, మెరుపును ఇస్తుంది. కానీ అందరికీ ఇది సరిగ్గా పనిచేయకపోవచ్చు. మీ చర్మం రకానికి తగిన జాగ్రత్తలు తీసుకుని వాడితేనే బాదం నూనె మంచి ఫలితాలు ఇస్తుంది. ఎండ నుంచి రక్షణ తీసుకుంటూ తక్కువగా వాడితే మీ చర్మం ఆరోగ్యంగా మెరుస్తుంది.

## ఇవి తింటే ఎముకలకు తిరుగుండదు.. మస్తు బలంగా ఉంటాయి..!



మన ఎముకలు బలంగా ఉండాలంటే మనం తినే ఆహారంలో సరైన పోషకాలు ఉండాలి. ముఖ్యంగా కాల్షియం, ఫాస్ఫరస్, విటమిన్ డి వంటివి ఎక్కువగా ఉండే ఆహారం తీసుకోవడం చాలా ముఖ్యం. ఈ పోషకాలు లేకపోతే ఎముకలు బలహీనంగా మారి నొప్పిగా ఉంటాయి. ఒక్కోసారి విరిగిపోయే ప్రమాదం కూడా ఉంది. అందుకే ప్రతిరోజు ఈ పోషకాలు ఉన్న ఆహారం తీసుకోవాలి. గుడ్లలో విటమిన్ డి చాలా ఎక్కువగా ఉంటుంది. ఈ విటమిన్ మన శరీరం కాల్షియంను బాగా గ్రహించడానికి సహాయపడుతుంది. విటమిన్ డి ఉండటం వల్ల ఎముకలు బలంగా తయారవుతాయి. గుడ్లు తినడం వల్ల ఎముకలకు కావలసిన కాల్షియం కూడా అందుతుంది. అందుకే ప్రతిరోజు గుడ్లు తింటే ఎముకలు ఆరోగ్యంగా ఉంటాయి. బాదం, చియా గింజలు, నువ్వులు వంటి నట్స్‌లో కాల్షియం, ఫాస్ఫరస్, మెగ్నీషియం వంటి ముఖ్యమైన పోషకాలు ఉంటాయి. ఇవి ఎముకలు బలంగా ఉండటానికి సహాయపడతాయి. వీటిని తరచుగా తినడం వల్ల ఎముకలు దృఢంగా తయారవుతాయి. అంతేకాకుండా ఇవి మన శరీరానికి రోగనిరోధక శక్తిని కూడా పెంచుతాయి. పప్పులలో కాల్షియం, మెగ్నీషియం, జింక్ వంటి ఖనిజాలు ఉంటాయి. ఇవి ఎముకలకు కావలసిన బలాన్ని ఇస్తాయి. మనం పప్పులు తింటే ఎముకలు బలంగా తయారవుతాయి. ఎముకలకు సంబంధించిన చాలా సమస్యలు ఈ ఆహారం వల్ల తగ్గిపోతాయి. పాలు, పెరుగు, చీజ్ వంటి పాల ఉత్పత్తుల్లో కాల్షియం చాలా ఎక్కువగా ఉంటుంది. ఇవి మన శరీరానికి కావలసిన విటమిన్ డి ని కూడా అందిస్తాయి. దీనివల్ల ఎముకలు బలహీనంగా మారడం తగ్గుతుంది. ఎముకలు బలంగా, ఆరోగ్యంగా ఉండటానికి ప్రతి వయసులోనూ ఈ ఉత్పత్తులు తీసుకోవడం మంచిది. సాల్మన్, ట్యూనా వంటి కొవ్వు చేపల్లో విటమిన్ డి, ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ ఉంటాయి. వీటిని తినడం వల్ల ఎముకల ఆరోగ్యం మెరుగుపడుతుంది. శరీరంలో వాపులు తగ్గి ఎముకలు బలంగా తయారవుతాయి. ఆకుకూరలు తింటే మన ఎముకలకు కావలసిన విటమిన్లు, కాల్షియం అందుతాయి. వీటిని ఎక్కువగా తింటే ఎముకలు బలంగా ఉంటాయి. ఎముకలు బలహీనంగా ఉండటం, నొప్పి వంటి సమస్యలు తగ్గి మనం ఆరోగ్యంగా ఉంటాము. బ్రోకలీలో కాల్షియం, విటమిన్ కె, యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి ఎముకలు బలంగా ఉండటానికి.. శరీరంలో హాని చేసే పదార్థాలను తగ్గించడానికి సహాయపడతాయి. బ్రోకలీ తినడం వల్ల ఎముకలు దృఢంగా తయారవుతాయి. కొన్నిసార్లు మార్కెట్లో కాల్షియం, విటమిన్ డి కలిపిన ఆహారాలు కూడా దొరుకుతాయి. వీటిని తినడం వల్ల ఎముకలకు కావలసిన పోషకాలు అందుతాయి. ఈ ఆహారాలు ఎముకల సమస్యలు రాకుండా కాపాడతాయి. ఎముకల ఆరోగ్యం కోసం మనం తినే ఆహారం చాలా ముఖ్యం. ప్రతిరోజు సరైన పోషకాలు తీసుకోకపోతే ఎముకలు బలహీనమవుతాయి. కాబట్టి కాల్షియం, విటమిన్ డి వంటి పోషకాలు ఎక్కువగా ఉన్న ఆహారం తీసుకోవడం చాలా అవసరం.

## షుగర్ లెవెల్స్ కంట్రోల్లో ఉండాలంటే పచ్చడి తినాల్సిందే..!




పచ్చళ్లలో మంచి సూక్ష్మజీవులు ఉంటాయి.. వాటిని ప్రోబయోటిక్స్ అంటారు. ఇవి మన కడుపులో ఉండే మంచి బ్యాక్టీరియాను పెంచుతాయి. మంచి బ్యాక్టీరియా పెరగడం వల్ల మనం తిన్న ఆహారం బాగా జీర్ణమవుతుంది. దీని వల్ల నీరసం తగ్గి.. మనకు ఎక్కువ శక్తి వస్తుంది. అయితే కడుపులో మంట లేదా పుండు ఉన్నవారు మాత్రం పచ్చళ్లను ఎక్కువగా తినకూడదు. అలా తింటే వారి సమస్యలు పెరిగే అవకాశం ఉంది. పచ్చళ్లలో కేలరీలు చాలా తక్కువగా ఉంటాయి. అందుకే బరువు తగ్గాలనుకునే వారికి ఇవి బాగా సహాయపడతాయి. బరువు పెరిగే సమస్యతో బాధపడేవారు పచ్చళ్లు తింటే బరువు అదుపులో ఉంటుంది. కానీ ఎప్పుడూ కొద్దిగానే తినాలి. ఎక్కువ తింటే మాత్రం సమస్యలు రావచ్చు. కాబట్టి పచ్చళ్లను తగినంత పరిమాణంలో తీసుకోవడం మంచిది. కండరాల నొప్పులు తగ్గించడంలో కూడా పచ్చళ్లు సహాయపడతాయి. వ్యాయామం చేసిన తర్వాత వచ్చే కండరాల నొప్పిని తగ్గించడానికి ఇవి బాగా పనిచేస్తాయి. ఇది ఆటలు ఆడేవారికి లేదా వ్యాయామం చేసేవారికి చాలా ఉపయోగకరంగా ఉంటుంది. కండరాల నొప్పి తగ్గితే శరీరం బాగా పనిచేస్తుంది.. అలాగే శక్తి కూడా ఎక్కువగా ఉంటుంది. రక్తంలో చక్కెర స్థాయిని అదుపులో ఉంచడంలో పచ్చళ్లు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. పచ్చళ్లలో ఉండే పోషకాలు రక్తాన్ని ఎక్కువగా పెరగకుండా చూస్తాయి. దీని వల్ల డయాబెటిస్ వచ్చే ప్రమాదం తగ్గుతుంది. రక్తంలో చక్కెర సరైన స్థాయిలో ఉంటే మన ఆరోగ్యం బాగుంటుంది.. మనం తేలికగా ఉంటాము. పచ్చళ్లలో చాలా ఎక్కువ యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి మన శరీరంలో హాని చేసే కణాలను (ఫ్రీ రాడికల్స్) ఎదుర్కొంటాయి. ఈ ఫ్రీ రాడికల్స్ వల్ల చాలా రకాల రోగాలు వస్తాయి. పచ్చళ్లను తరచుగా తినడం వల్ల క్యాన్సర్ లాంటి పెద్ద రోగాలు రాకుండా సహాయపడుతుంది. మన శరీరం ఆరోగ్యంగా ఉండటానికి పచ్చళ్లు చాలా అవసరం. పచ్చళ్లు తినడం వల్ల మన రోగనిరోధక శక్తి కూడా పెరుగుతుంది. అంటే మన శరీరాన్ని రోగాల నుంచి కాపాడే శక్తి బలపడుతుంది. పచ్చళు తీసుకోవడం వల్ల వైరస్, బ్యాక్టీరియా వంటి ఇన్ఫెక్షన్లు తగ్గుతాయి. వాతావరణం మారినప్పుడు వచ్చే జబ్బులు కూడా రాకుండా ఉంటాయి. కాబట్టి పచ్చళ్లు తినడం మన ఆరోగ్యానికి మంచిది. మన గుండెను బలంగా ఉంచడంలో కూడా పచ్చళ్లు సహాయపడతాయి. పచ్చళ్లలో ఉండే ప్రోబయోటిక్స్ గుండె పనితీరును మెరుగుపరుస్తాయి. గుండె ఆరోగ్యం బాగుంటే మనం సంతోషంగా ఉండగలుగుతాము. పచ్చళ్లలోని పోషకాల వల్ల గుండె సంబంధిత సమస్యలు తగ్గుతాయి.. మన శరీరం బలంగా మారుతుంది. శరీరంలోని కొలెస్ట్రాల్‌ను నియంత్రించడంలో పచ్చళ్లు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. చెడు కొలెస్ట్రాల్ ఎక్కువైతే చాలా ఆరోగ్య సమస్యలు వస్తాయి. పచ్చళ్లలో ఉండే పోషకాలు చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి.. శరీరంలో కొవ్వును కరిగించడానికి సహాయపడతాయి. కొవ్వు తగ్గడం వల్ల బరువు తగ్గి ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఈ విధంగా పచ్చళ్లను మన ఆహారంలో చేర్చుకోవడం వల్ల మన శరీరానికి ఎన్నో రకాల ప్రయోజనాలు కలుగుతాయి.

## ఝాన్సీరాణి వారసత్వం అంటే ఇదేగా.. గర్భంతో ఉండి రెండేళ్ల కొడుకుతో కార్గిల్ యుద్ధంలో



ఇప్పుడు ఎక్కడ చూసినా ఆపరేషన్ సిందూర్ వార్తలే.. ఏ నోట విన్నా సోఫియా ఖురేషి, వ్యోమికా సింగ్‌ల గురించే .. అయితే అవసరం అయితే ఆడది యుద్ధం బెబ్బులిలా పోరాడుతుందని కార్గిల్ యుద్ధంలో కూడా ఓ మహిళా ఆర్మీ ఆఫీసర్ నిరూపించారు. ఇప్పుడు 1999 లో జరిగిన కార్గిల్ యుద్ధంలో ధైర్య సాహసాలతో పోరాడిన మహిళా ఆర్మీ ఆఫీసర్ గురించిన ఒక కథ వైరల్ అవుతోంది. ఆ సమయంలో ఆ ఫీసర్ గర్భవతి.. రెండేళ్ల బిడ్డకు తల్లి. అయినా దేని గురించి చింతించకుండా.. దేశ రక్షణ కోసం సైన్యంతో ధైర్యంగా పోరాడింది. ఆమె స్ఫూర్తిదాయకమైన కథ ప్రజల హృదయాలను గెలుచుకుంటోంది. ఆ మహిళా ఆఫీసర్ గురించి తెలుసుకుందాం.. ఆపరేషన్ సిందూర్ తర్వాత.. దేశంలో మాత్రమే కాదు ప్రపంచ వ్యాప్తంగా కూడా భారత సైన్యం బలం, పరాక్రమం గురించి చర్చ జరుగుతూనే ఉంది. అయితే, ఈ ఆపరేషన్ తర్వాత కల్నల్ సోఫియా ఖురేషి , వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఇది భారతీయులు మహిళలు ఇచ్చే ప్రాధాన్యతను చెప్పకనే చెప్పింది అంటూ ప్రపంచం దృష్టిని ఆకర్షించడమే కాదు ప్రతి ఒక్కరూ వారిని ప్రేరణగా తీసుకొని, మహిళలు ఇలాగే ఉండాలని చెబుతున్నారు కూడా. ఇదిలా ఉండగా 999లో కార్గిల్ యుద్ధంలో పోరాడిన ఒక ధైర్యవంతురాలైన మహిళా సైనికాధికారి కథ వైరల్ మళ్ళీ తెరపైకి వచ్చింది. మహిళా ఆర్మీ ఆఫీసర్ యాషికా హత్వాల్ త్యాగి. యుద్ధ సమయంలో యాషికా గర్భవతి.. రెండేళ్ల బిడ్డకు తల్లి. అయినప్పటికీ కార్గిల్ యుద్ధంలో శత్రు సైన్యంతో ధైర్యంగా పోరాడారు. తను ఒక తల్లిని, గర్భవతిని అనేది పట్టించుకోలేదు . దేశ రక్షణ తన ప్రాధాన్యత అనుకున్నారు.

### గర్భవతిగా కార్గిల్ యుద్ధంలో పాల్గొన్న ఆఫీసర్

**సూర్యునిపై శని వక్రదృష్టి ఈ5రాశుల వారికి 30రోజులు కష్టాలే కష్టాలు**

1999 లో జరిగిన కార్గిల్ యుద్ధం గురించి .. ఈ యుద్ధంలో ధైర్యంగా పోరాడి దేశానికి విజయం తెచ్చిన సైనికుల గురించి తలచుకుని నేటికీ గర్వ పడతారు. అయితే ఈ యుద్ధంలో పోరాడిన ఆర్మీ ఆఫీసర్స్ లో యాషికా హత్వాల్ త్యాగి అనే మహిళా సైనికాధికారి ఒకరు. ఇటీవల రాజ్ షమానీ పాడ్‌కాస్ట్‌లో.. యాషికా హత్వాల్ త్యాగి గర్భవతిగా ఉన్నప్పుడు కార్గిల్ యుద్ధంలో చేసిన కార్గిల్ యుద్ధం గురించి మాట్లాడారు. పాడ్‌కాస్ట్‌లో, యాషికా త్యాగి కార్గిల్ లో యుద్ధం చేయడనికి వెళ్తున్న సమయంలో తాను రెండు నెలల గర్భవతిని అని.. అప్పటికే రెండేళ్ళ చిన్నారి కూడా ఉన్నట్లు వెల్లడించారు. ఈ వీడియో బి7773 అనే ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో షేర్ చేయబడింది.

**వీడియోను ఇక్కడ చూడండి:**

కార్గిల్ యుద్ధ సమయంలో యాశికా లేహ్ నుంచి సియాచిన్ హిమానీనదం వరకు లాజిస్టిక్స్ కార్యకలాపాలను నిర్వహించారు. 1999 మే నెలలో యుద్ధం ప్రారంభమవుతుందని తమకు అసలు తెలియదు. అయితే ఆ సమయంలో ఏర్పడిన అత్యవసర పరిస్థితి కారణంగా.. రెండేళ్ళ తన కొడుకును తన తోనే ఉంచుకోవలసి వచ్చింది. పిల్లవాడిని కమాండ్‌లో ఉంచడానికి అనుమతి కోసం కమాండింగ్ అధికారిని అడిగాను.. అధికారి అంగీకరించారు. అలా ఓవైపు చిన్నారి బాలుడి పెట్టుకుని మరీ యుద్ధంలో శత్రువులపై పోరాడినట్లు చెప్పిన యశికా గురించి తెల్సిన తర్వాత చాలా మంది ఆశ్చర్యపోతున్నారు. ప్రస్తుతం ఆర్మీ నుంచి రిటైర్ అయిన యాషికా త్యాగి మోటివేషనల్ స్పీకర్ , నాయకత్వ శిక్షకురాలిగా పనిచేస్తున్నారు.

## చంద్ర బింబంలా మెరిసే ఫేస్ మీ సొంతం కావాలా.. చాక్లెట్ ఈ ఫేస్ ప్యాక్ లు ట్రై చేయండి బెస్ట్ రిజల్ట్ మీ సొంతం..



వేసవిలో, ఎండ, దుమ్ము, కాలుష్యం కారణంగా చర్మంపై టాన్ పెరిగిపోతుంది. ముఖం మీద మొటిమలు, నల్లటి మచ్చలు రావడం మొదలవుతుంది. ఇది చర్మం కాంతిని తగ్గిస్తుంది. కనుక ఈ సమస్యలన్నింటినీ వదిలించుకోవడానికి ఇంట్లోనే చాక్లెట్‌తో ఫేస్ మాస్క్ తయారు చేసుకోవచ్చు. కనుక ఈ రోజు ఫేస్ మాస్క్ ను ఎలా తయారు చేయాలి? దాని ప్రయోజనాలు ఏమిటో తెలుసుకుందాం. చంద్ర బింబంలా మెరిసే ఫేస్ మీ సొంతం కావాలా.. చాక్లెట్ ఈ ఫేస్ ప్యాక్ లు ట్రై చేయండి.. బెస్ట్ రిజల్ట్ మీ సొంతం.. మీరు ఎవరికైనా చాక్లెట్ బహుమతిగా ఇచ్చి ఉంటారు లేదా కొన్నిసార్లు మూడ్ ని మార్చుకోవడానికి చాక్లెట్ ని తింటూ ఉంటారు. పిల్లలు అయినా, పెద్దలు అయినా, అందరికీ చాక్లెట్ అంటే ఇష్టం. అందుకే చాక్లెట్ ని తినే అవకాశం కోసం ఎదురుచూస్తూ ఉంటారు. అయితే చాక్లెట్ చర్మ సమస్యలను నయం చేయడంలో కూడా సహాయపడుతుందని మీకు తెలుసా? చాక్లెట్ తో తయారు చేసిన ఫేస్ ప్యాక్ ని ముఖం మీద అప్లై చేయడం ద్వారా గ్లోయింగ్ స్కిన్ పొందవచ్చు. ఈ ఫేస్ మాస్క్‌లు ముఖంపై పేరుకున్న మురికిని తొలగించి చర్మాన్ని శుభ్రంగా చేస్తుంది. కనుక ఇక నుంచి చాక్లెట్ తినడంతో పాటు, చాక్లెట్ ఫేస్ మాస్క్ ని అప్లై చేసుకునే ప్రయత్నం చేయండి. అయితే చాక్లెట్ చర్మానికి ఎలా మేలు చేస్తుంది. దీనిని ముఖానికి అప్లై చేయడం సురక్షితమేనా వంటి అనేక ప్రశ్నలు మనస్సులో మెదులుతూ ఉంటాయి. కనుక ఈ రోజు చర్మ సంరక్షణలో చాక్లెట్‌ను ఎలా భాగంగా చేసుకోవచ్చో తెలుసుకుందాం. తద్వారా మీ చర్మం మెరుపు చెక్కుచెదరకుండా ఉంటుంది.

### చాక్లెట్ చర్మానికి ఎందుకు మేలు చేస్తుంది?

డార్క్ చాక్లెట్‌లో కాటెచిన్‌లు, పాలీఫెనాల్స్, యాంటీఆక్సిడెంట్లు, ఫ్లేవనాల్స్ ఉంటాయి. డార్క్ చాక్లెట్‌లో ఉండే ఫ్లేవనాయిడ్లు కొల్లాజెన్ ఉత్పత్తికి కూడా సహాయపడతాయి. ఇది మీకు ప్రకాశవంతమైన, మచ్చలేని చర్మాన్ని ఇస్తుంది.

**ఆ దేశంలో నరకానికి ద్వారం.. అక్కడికి వెళ్తే ప్రాణంతో తిరిగి రారట**

**చాక్లెట్ డార్క్ చాక్లెట్ ఫేస్ మాస్క్ తో ఈ 5 ఫేస్ మాస్క్ లను తయారు చేసుకోండి.**

చాక్లెట్ ,షుగర్ పేస్ మాస్క్ తయారు చేయడానికి 2 డార్క్ చాక్లెట్లు, 4-5 చెంచాల పాలు, 3 చెంచాల బ్రౌన్ షుగర్ మరియు 1 చెంచా ఉప్పు అవసరం. ముందుగా చాక్లెట్ కరిగించి దానిలో ఉప్పు , చక్కెర కలపండి. చల్లారిన తర్వాత ఈ మిశ్రమాన్ని ముఖానికి అప్లై చేసి 20 నిమిషాలు ఉంచి.. ఆపై చల్లటి నీటితో ముఖం కడుక్కోవాలి. ఈ మాస్క్ మీ చర్మాన్ని మృదువుగా , కాంతి వంతంగా మార్చడంలో సహాయపడుతుంది.

### చాక్లెట్ , అరటిపండు ఫేస్ మాస్క్

చాక్లెట్ .. అరటిపండు ఫేస్ మాస్క్ తయారు చేయడానికి 2 టీస్పూన్ల కోకో పౌడర్, 1 టీస్పూన్ తేనె, అర కప్పు గుజ్జు చేసిన అరటిపండు, 1 టీస్పూన్ పెరుగు అవసరం. ఈ వస్తువులన్నింటినీ కలిపి పేస్ట్ లా చేసి ముఖం , మెడపై అప్లై చేసి, గోరువెచ్చని నీటితో ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి. ఈ మాస్క్‌లో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. కనుక ఇది మీ చర్మాన్ని తేమగా ఉంచడంలో సహాయపడుతుంది.

### చాక్లెట్, ఓట్ మీల్ తో మచ్చలేని చర్మాన్ని పొందండి

ఈ ఫేస్ మాస్క్ తయారు చేయడానికి అర కప్పు కోకో పౌడర్, 3 చెంచాల ఓట్ మీల్, 1 చెంచా క్రీమ్, తేనె కలపండి. తర్వాత ముఖం, మెడపై 20 నిమిషాలు అప్లై చేసి గోరువెచ్చని నీటితో ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి. మీరు ఈ ఫేస్ మాస్క్‌ను వారానికి రెండుసార్లు ఉపయోగించవచ్చు.


### చాక్లెట్, శనగపిండి మాస్క్ మీ చర్మాన్ని ప్రకాశవంతం చేస్తుంది.

ఈ మాస్క్ తయారు చేయడానికి మీకు 2 చెంచాల శనగపిండి, 1 చెంచా పెరుగు, అర కప్పు కోకో పౌడర్, సగం నిమ్మకాయ అవసరం. ఈ వస్తువులన్నింటినీ కలిపి ఈ ఫేస్ మాస్క్‌ను ముఖంపై 30 నిమిషాలు అప్లై చేసి, ఆరిన తర్వాత ముఖం కడుక్కోవాలి. మీరు దీన్ని వారానికి రెండుసార్లు ఉపయోగించవచ్చు. నిమ్మకాయలో విటమిన్ సి ఉంటుంది. ఇది ముఖం మీద నల్లటి మచ్చలను తగ్గించడంలో సహాయపడుతుంది.

### చాక్లెట్ , పసుపు ఫేస్ మాస్క్ తో మెరిసే చర్మాన్ని పొందండి

ఈ మాస్క్ తయారు చేయడానికి 2 టీస్పూన్ల కోకో పౌడర్, 1 టీస్పూన్ పసుపు పొడి , 2 టీస్పూన్ల పాలు కలిపి ముఖం మీద 20 నిమిషాలు అప్లై చేయండి. ఇది మీకు మచ్చలేని, ప్రకాశవంతమైన చర్మాన్ని ఇస్తుంది.

## తేనెలో జీడిపప్పు నానబెట్టి ఎప్పుడైనా తిన్నారా? మీ గుండెకు వేయి ఏనుగుల బలం..



ఆరోగ్యానికి మేలు చేసే డ్రైఫ్రూట్స్‌లలో జీడిపప్పు ముఖ్యమైనది. అయితే కొందరు కొలెస్ట్రాల్ పెరుగుతుందని భయపడి వీటిని తినేందుకు విముఖత చూపుతున్నారు. వీటిల్లో ఉండే పాలీఅన్‌శాచ్యురేటెడ్, మోనోఅన్‌శాచ్యురేటెడ్ కొవ్వులు చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి, ఒంట్లో ట్రైగ్లిజరైడ్స్ పెరగకుండా, ఇతర దుష్ఫలితాలు తలెత్తకుండా కాపడుతాయని.. జీడిపప్పు అంటే ఎవరికి ఇష్టం ఉండదు చెప్పండి. అయితే కొందరు కొలెస్ట్రాల్ పెరుగుతుందని భయపడి వీటిని తినేందుకు విముఖత చూపుతున్నారు. నిజానికి, జీడిపప్పు గుండెకు చేసే మేలు మరే ఇతర డ్రైఫ్రూట్స్ కూడా చేయవని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. వీటిల్లో ఉండే పాలీఅన్‌శాచ్యురేటెడ్, మోనోఅన్‌శాచ్యురేటెడ్ కొవ్వులు చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి, ఒంట్లో ట్రైగ్లిజరైడ్స్ పెరగకుండా, ఇతర దుష్ఫలితాలు తలెత్తకుండా కాపడుతాయని చెబుతున్నారు. దీంతో గుండె జబ్బులు రాకుండానూ నిరోధించవచ్చు. వీటిల్లో ఎక్కువగా ఉండే మెగ్నీషియం కూడా గుండెకు ఎంతో మేలు చేస్తుంది. అయితే మనలో చాలా మందికి జీడిపప్పును వేయించుకుని.. దానిపై లైట్‌గా చాట్ మసాలా చల్లి కాస్త ఉప్పగా, కారంగా వీటిని తినడం అలవాటు. అలాగే కొందరికి పంచదారతో లేదంటే బెల్లంతో పాకం పట్టి అందులో కలిపి వీటిని తింటుంటారు. అయితే.. మీకు తెలుసా? తేనెలో జీడిపప్పు నానబెట్టి తినడం వల్ల ఆరోగ్యానికి బోలెడన్ని లాభాలు ఉన్నాయని ఆరోగ్య నిపుణులు అంటున్నారు ముఖ్యంగా ప్రతి సీజన్లో వచ్చే వ్యాధుల నుంచి ఆరోగ్యాన్ని కాపడటంలో జీడిలోని సుగుణాలు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని చెబుతున్నారు. తేనెలో జీడిపప్పు నానబెట్టి తీసుకోవడం వల్ల వీటిలోని కాల్షియం, సోడియం, విటమిన్ సి, విటమిన్ బి, విటమిన్ కె, మెగ్నీషియం, పొటాషియం, జింక్, ఐరన్, ప్రోటీన్స్, యాంటీఆక్సిడెంట్స్ వంటివి సమృద్ధిగా శరీరానికి అందుతాయి. ఇక తేనె గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. బరువు తగ్గడం నుంచి డిప్రెషన్ ఆపడం వరకు ఎన్నో రకాలుగా ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ప్రకృతి ప్రసాధించిన సహజ తేనెలో జీడిపప్పు నానబెట్టి తీసుకోవడం వల్ల కీళ్ల నొప్పుల నుంచి చక్కని ఉపశమనం లభిస్తుంది.

**దంచి కొడుతున్న వానలు.. ఈదురు గాలులతో వడగండ్లు! ఆరెంజ్ అలర్ట్ జారీ**

అలాగే కంటి సంబంధిత సమస్యలు కూడా దరిచేరవు. రక్తహీనత సమస్యతో బాధపడుతున్న వారికి ఇది మంచి ఎంపిక. మెదడు కూడా చురుగ్గా పనిచేస్తుంది. చెడు కొలెస్ట్రాల్ తగ్గించి గుండె ఆరోగ్యంగా పనిచేసేలా చేస్తుంది. అయితే తేనెలో నానబెట్టిన జీడిపప్పు మితంగా తింటేనే అది అమృతంలా పనిచేస్తుంది. ఎందుకంటే ఇందులో అధిక కేలరీలు ఉంటాయి. రుచిగా ఉందికదాని అపరిమితంగా తీసుకుంటే మొదటికే మోసం వస్తుంది. కాబట్టి రోజుకు ఒక స్పూన్ చొప్పున తీసుకుంటే మంచి ఫలితాలు పొందొచ్చు.

## ఈ జ్యూస్ తో కడుపు నిండుగా.. బరువు తగ్గడం గ్యారెంటీ..!

నిమ్మకాయలో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి మన శరీరంలో జీవక్రియను పెంచి కొవ్వును కరిగించడానికి సహాయపడతాయి. ఉదయం ఖాళీ కడుపుతో నిమ్మరసం తాగితే శరీరం తేలికగా చురుకుగా ఉంటుంది. అంతేకాకుండా శరీరానికి నీరు కూ కీరదోస ఆకులు, పుదీనా ఆకులు, నిమ్మరసం కలిపి తాగితే వేసవి వేడిని తగ్గించడంతో పాటు శరీరం నిండుగా నీటితో ఉంటుంది. ఈ డ్రింక్స్ చల్లగా ఉండి మనకు శక్తినిస్తాయి. బరువు తగ్గడానికి కూడా సహాయపడతాయి, శరీరం వేడిని తగ్గిస్తాయి. యాపిల్ సైడర్ వెనిగర్ ను నీటిలో కలిపి రోజుకు ఒకసారి తాగడం వల్ల రక్తంలోని చక్కెర స్థాయి అదుపులో ఉంటుంది. ఇది ఆకలిని తగ్గిస్తుంది. దీనివల్ల మనం ఎక్కువ ఆహారం తీసుకోకుండా ఉంటాము. కొలెస్ట్రాల్ కూడా తగ్గుతుంది. బరువు తగ్గడం సులభం అవుతుంది. గ్రీన్ టీలో కెటాచిన్స్ అనే శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి మన శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి ఆరోగ్యాన్ని కాపాడుతాయి. వేసవిలో ఉదయం, సాయంత్రం గ్రీన్ టీ తాగడం బరువు తగ్గడానికి చాలా మంచిది. ఇది మన శరీరానికి శక్తిని కూడా ఇస్తుంది చియా గింజల్లో ఎక్కువ ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. వీటిని నీటిలో నిమ్మరసం కలిపి తీసుకుంటే జీవక్రియ వేగంగా జరుగుతుంది. కొవ్వు కరిగి శరీరం తేలికగా అవుతుంది. అంతేకాకుండా పేగులు కూడా సరిగ్గా పని చేస్తాయి. పుచ్చకాయలో కేలరీలు చాలా తక్కువగా ఉంటాయి, నీరు ఎక్కువగా ఉంటుంది. దీని జ్యూస్ తాగితే మన శరీరం నిండుగా నీటితో ఉంటుంది. కడుపు నిండినట్లు అనిపిస్తుంది. దీనివల్ల మనం తక్కువ ఆహారం తింటాము. బరువు తగ్గడం సులభం అవుతుంది. అలోవెరా జ్యూస్ మన శరీరంలోని విష పదార్థాలను బయటకు పంపి జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ఇది కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించి బరువును అదుపులో ఉంచడానికి సహాయపడుతుంది. ఈ జ్యూస్ చర్మానికి కూడా చాలా మంచిది. కొబ్బరి నీళ్లలో కేలరీలు



తక్కువగా ఉంటాయి, ఎలక్ట్రోలైట్స్ ఎక్కువగా ఉంటాయి. ఇది మన శరీరాన్ని నిండుగా నీటితో ఆరోగ్యంగా ఉంచుతుంది. ఇది ఆకలిని నియంత్రించడానికి సహాయపడుతుంది. వేసవిలో దీన్ని తాగితే శరీరం చల్లగా, ఆరోగ్యంగా ఉంటుంది. వేసవి కాలంలో ఈ సహజ డ్రింక్ లు తాగడం అలవాటు చేసుకుంటే మన శరీరం ఆరోగ్యంగా ఉంటుంది. బరువు తగ్గడానికి ప్రయత్నించే వారికి కూడా ఈ డ్రింక్ లు చాలా ఉపయోగకరంగా ఉంటాయి.

## ఎఫ్‌టీసీసీఐ అధ్యక్షుడిగా రవికుమార్



హైదరాబాద్, జూలై 16 (నమస్తే తెలంగాణ): తెలంగాణ వాణిజ్య, పారిశ్రామిక సమాఖ్య (ఎఫ్‌టీసీసీఐ) ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికిగాను నూతన అధ్యక్షుడిగా ప్రముఖ టెక్నోక్రాట్ రాచకొండ రవికుమార్, ఉపాధ్యక్షుడిగా కేకే మహేశ్వరి ఎన్నికైనట్టు ఎఫ్‌టీసీసీఐ తెలిపింది. రవికుమార్ ప్రస్తుతం జెటాటెక్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా విధులు నిర్వహిస్తుండగా, కేకే మహేశ్వరి సీఐఎల్ సెక్యూరిటీస్ లిమిటెడ్ సీఎండీగా సేవలందిస్తున్నారని పేర్కొన్నది.

## బాలెనో, ఎర్టిగా వాహనాలు ప్రియం




మారుతి సుజుకీ..ఎర్టిగా, బాలెనో వాహన ధరలను 1.4 శాతం వరకు పెంచుతున్నట్టు ప్రకటించింది. ఈ రెండు మాడళ్లలో భద్రత ప్రమాణాలను మెరుగుపర్చడంలో భాగంగా ఆరు ఎయిర్‌బ్యాగ్‌లను నెలకొల్పింది. దీంతో వీటి ధరలను పెంచాల్సి వచ్చిందని కంపెనీ ఒక ప్రకటనలో వెల్లడించింది. ప్రీమియం హ్యాచ్‌బ్యాక్ బాలెనో రూ.6.7 లక్షల నుంచి రూ.9.92 లక్షల లోపు, ఎర్టిగా రూ.8.97 లక్షల నుంచి రూ.13.25 లక్షల లోపు లభించనున్నాయి.

## నిధుల సేకరణలో ఎస్బీఐ




దేశీయ బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఎస్బీఐ)..ఈక్విటీ, డెబిట్ మార్కెట్ల నుంచి రూ.45 వేల కోట్ల నిధులను సమీకరించాలని యోచిస్తున్నది. దీంట్లో క్యూఐపీ ద్వారా రూ.25 వేల కోట్ల నిధులు కూడా ఉన్నాయి. బుధవారం బ్యాంక్ క్యూఐపీల విక్రయాన్ని ప్రారంభించింది. దీంతోపాటు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో దేశీయంగా బాండ్లను విక్రయించడంతో మరో రూ.20 వేల కోట్లను సమీకరించాలని యోచిస్తున్నది. 2017-18 ఆర్థిక సంవత్సరంలో బ్యాంక్ రూ.15 వేల కోట్లను క్యూఐపీ ద్వారా సేకరించిన విషయం తెలిసిందే.

### చాట్‌జీపీటీ సేవల్లో అంతరాయం..
## సోషల్ మీడియా ద్వారా యూజర్లు ఫిర్యాదు




ఓపెన్ ఏఐకి చెందిన చాట్‌బాట్ చాట్‌జీపీటీ సేవల్లో అంతరాయం ఏర్పడింది. ఫలితంగా భారత్ సహా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న లక్షలాది మంది యూజర్లు ఈ సమస్యను ఎదుర్కొన్నారు. చాట్‌బాట్‌ను ఓపెన్ చేస్తుంటే.. ఎర్రర్ మెసేజ్‌లు వస్తున్నాయి. చాట్ హిస్టరీ లోడ్ అవ్వట్లేదు. దీనిపై యూజర్లు సోషల్ మీడియా ద్వారా ఫిర్యాదులు చేస్తున్నారు. డౌన్‌డిటెక్టర్ ప్రకారం.. భారత్ సహా ఉత్తర అమెరికా, ఐరోపా, ఆసియా దేశాల్లోని యూజర్లు ఈ సమస్యలు ఎదుర్కొన్నారు. దాదాపు 82 శాతం మంది యూజర్లు చాట్‌జీపీటీ సేవలు పొందలేకపోతున్నారు. మొబైల్ యాప్, వెబ్ రెండింటిలోనూ ఈ సమస్యను ఎదుర్కొన్నట్లు యూజర్లు ఫిర్యాదు చేస్తున్నారు. అంతేకాదు లాగిన్, నెట్‌వర్క్ ఎర్రర్, యాప్ సంబంధిత ఇతర సమస్యలు కూడా ఎదుర్కొంటున్నట్లు ఫిర్యాదు చేస్తున్నారు. తాజా సమస్యపై 'ఓపెన్‌ఏఐ సంస్థ స్పందించింది. సమస్యను గుర్తించామని, దాన్ని పరిష్కరించేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపింది. చాట్‌జీపీటీ రికార్డ్ మోడ్, సోరా, కోడెక్స్ వంటి సేవల్లో అంతరాయం ఉన్నట్లు తెలిపింది.

## హెచ్‌ఐవీకి అరబిందో ఔషధం




హైదరాబాద్, జూలై 15: అరబిందో ఫార్మా.. హెచ్‌ఐవీని నియంత్రించే ఔషధాన్ని విడుదల చేయబోతున్నది. ఇందుకు సంబంధించి మెడిసిన్స్ పెటెంట్ పూల్, వివ్ హెల్త్‌కేర్‌లతో వాలంటరీ లైసెన్సింగ్ అగ్రిమెంట్‌ను కుదుర్చుకున్నది. ఔషధాన్ని తయారు చేయడంతోపాటు 133 దేశాలకు ఎగుమతి చేయాలనుకుంటున్నది. ప్రస్తుతం హెచ్‌ఐవీ చికిత్స కోసం వినియోగిస్తున్న క్యాబోటెగ్రావీర్‌కు జనరిక్ వెర్షన్‌గా ఈ ఔషధాన్ని రూపొందిస్తున్నది.

## తల్లిదండ్రులకు బిగ్ అప్డేట్.. వెంటనే ఇలా చేయకపోతే మీ పిల్లల ఆధార్ రద్దవుతుంది..




చిన్నారుల ఆధార్ బయోమెట్రిక్ అప్‌డేషన్‌కు సంబంధించి భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ కీలక అలర్ట్ జారీ చేసింది. చిన్నారికి ఏడేళ్లు వచ్చినా బయోమెట్రిక్ వివరాలు అప్డేట్ చేయకపోయి ఉంటే.. ఆ ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని తల్లిదండ్రులకు, సంరక్షకులకు సూచించింది. ఈ మేరకు కీలక ప్రకటన విడుదల చేసింది. 5 నుండి 7 సంవత్సరాల వయస్సు గల పిల్లల తల్లిదండ్రులు తమ పిల్లలకు ఆధార్ బయోమెట్రిక్‌లను వీలైనంత త్వరగా అప్‌డేట్ చేయాలని భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ రిమైండర్ లో పేర్కొంది. ఆధార్ నమోదు కేంద్రాలలో 7 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలకు బయోమెట్రిక్ నవీకరణలు ఉచితం అని పేర్కొంది. అయితే, 7 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు ఉన్న పిల్లలకు అప్డేషన్ ప్రక్రియ ఆలస్యం అయితే.. ఆధార్ నంబర్‌ను రద్దు చేయవచ్చు లేదా.. ఆలస్యమైన అప్డేషన్లకు రూ.100 రుసుము వర్తిస్తుంది.

**ఈ అప్డేషన్ ఎందుకు ముఖ్యమైనది?**

"నవీకరించబడిన బయోమెట్రిక్‌తో కూడిన ఆధార్ జీవన సౌలభ్యాన్ని సులభతరం చేస్తుంది.. పాఠశాల అడ్మిషన్లు, ప్రవేశ పరీక్షలకు నమోదు చేసుకోవడం, స్కాలర్‌షిప్‌ల ప్రయోజనాలను పొందడం, (డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్) పథకాలు లాంటి మొదలైన సేవలను పొందేందుకు ఆధార్ అప్డేట్ గా ఉండటం ముఖ్యం.. ఏడేళ్లు దాటిన బయోమెట్రిక్ వివరాలు అప్డేట్ చేయకపోతే.. ఆధారం నంబర్ డీయాక్టివేట్ అవుతుంది.." అని నొక్కి చెప్పింది. తల్లిదండ్రులు/సంరక్షకులు తమ పిల్లలు ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలని సూచించింది.

**ఇది ముందుగా ఎందుకు చేయలేము?..**

"ఐదేళ్ల లోపు పిల్లల ఆధార్ నమోదు కోసం వేలిముద్రలు.. ఐరిస్ బయోమెట్రిక్స్ సేకరించబడవు.. ఎందుకంటే అవి ఆ వయస్సులో పరిపక్వత చెందవు" అని స్పష్టం చేసింది. ఈ ప్రక్రియను క్రమబద్ధీకరించడానికి, పిల్లల ఆధార్‌తో అనుసంధానించబడిన రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌లకు హెచ్చరికలను పంపడం ప్రారంభించింది.. తల్లిదండ్రులను తప్పనిసరి బయోమెట్రిక్ అప్‌డేట్ పూర్తి చేయాలని కోరింది.

పిల్లల ఆధార్ బయోమెట్రిక్‌ల అప్డేషన్ కోసం ఇలా చేయండి..

సమీపంలోని ఆధార్ సేవా కేంద్రాన్ని లేదా అధీకృత కేంద్రాన్ని సందర్శించండి.

అవసరమైన పత్రాలను సిద్ధం చేయండి

పిల్లల ఆధార్ కార్డును తీసుకెళ్లండి.

జనన ధృవీకరణ పత్రం లేదా పాఠశాల వంటి సహాయక పత్రాలు అవసరం కావచ్చు.

నవీకరణ ఫారమ్ నింపండి..

అవసరమైన వివరాలను అందించి, కొత్త వేలిముద్రలు, ఐరిస్ స్కాన్.. ఛాయాచిత్రాన్ని సమర్పించండి.

ప్రక్రియ పూర్తైన అనంతరం రసీదు పొందండి

సమర్పించిన తర్వాత, మీరు అప్‌డేట్ రిక్వెస్ట్ నంబర్ తో కూడిన రసీదు స్లిప్‌ను అందుకుంటారు.

ట్రాక్ అప్‌డేట్ స్థితి.. దీని ద్వారా ఆధార్ అప్డేషన్ ను తనిఖీ చేయొచ్చు..

వెబ్‌సైట్‌లోని ని ఉపయోగించి ఆన్‌లైన్‌లో నవీకరణ స్థితిని తనిఖీ చేయవచ్చు..

**15 ఏళ్ల వయసులో రెండవ అప్‌డేట్ కూడా అవసరమే..**

పిల్లలకి 15 ఏళ్లు నిండినప్పుడు మరొక బయోమెట్రిక్ అప్‌డేట్ తప్పనిసరి అని తల్లిదండ్రులకు గుర్తు చేసింది.. ఎందుకంటే కౌమారదశలో శారీరక లక్షణాలు మారుతాయి. చివరి నిమిషంలో వచ్చే ఇబ్బందులను నివారించడానికి.. ఆధార్-లింక్డ్ సేవలకు అంతరాయం లేకుండా యాక్సెస్ ఉండేలా చూసుకోవడానికి తల్లిదండ్రులు వీలైనంత త్వరగా ప్రక్రియను పూర్తి చేయ ప్రకటనలో తెలిపింది.

## పన్నులు పిండేస్తున్నారు.. గత 11 ఏండ్లలో 274 శాతం పెరుగుదల




దేశంలో ఏటా ప్రత్యక్ష పన్ను వసూళ్లు పైపైకి.. వార్షిక వసూళు రూ.7 లక్షల కోట్ల నుంచి 27 లక్షల కోట్ల వరకు ఎగిసిన వైనం కేంద్రంలోని నరేంద్ర మోదీ సర్కారు పన్నులతో ప్రజల్ని పీల్చిపిప్పి చేస్తున్నది. 11 ఏండ్ల క్రితం గద్దెనెక్కిన ఈ ప్రభుత్వ పెద్దలు.. పన్ను పోటును మరింత పదునెక్కించారు మరి. ఈ దశాబ్దానికిపైగా కాలంలో దేశంలో ప్రత్యక్ష పన్ను వసూళ్లు ఏకంగా 274 శాతం పెరిగిపోయాయంటే పన్నుల భారం ఏ స్థాయిలో ఎక్కువైందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. కాంగ్రెస్ నేతృత్వంలోని గత యూపీఏ సర్కారు హయాంలో చివరి ఆర్థిక సంవత్సరమైన 2013-14లో రూ.7.22 లక్షల కోట్లుగా ప్రత్యక్ష పన్నుల వసూళ్లుంటే.. గత ఆర్థిక సంవత్సరం (2024-25) రూ.27.03 లక్షల కోట్లుగా ఉన్నాయి.

**కొత్త పన్ను విధానంతో..**

కొత్త ఆదాయ పన్ను విధానంతో పన్ను మినహాయింపులు, కోతలకు తావు లేకుండా చేశారని కేంద్ర ప్రభుత్వంపై పలువురు ఆర్థిక నిపుణులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. పాత పన్ను విధానంలో సేవింగ్స్‌కు, పెట్టుబడులకు ప్రాధాన్యత ఉండేదని, దీంతో దేశం పొదుపు దిశగా నిర్మాణాత్మకంగా అడుగులేసిందని పేర్కొంటున్నారు. అయితే ప్రతీ బడ్జెట్‌లో పాత పన్ను విధానానికి స్వస్తి పలికేలా.. కొత్త పన్ను విధానంలోనే మార్పులు చేస్తున్నారని, ఇది సరికాదన్న అభిప్రాయాన్ని వెలిబుచ్చుతున్నారు. ఖజానాను నింపుకోవడానికి ప్రజలపై పన్నుల భారాన్ని మోపడం తగదని చెప్తున్నారు. నిజానికి వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) వసూళ్లు కూడా ఏటేటా పెరుగుతూపోతున్న సంగతి విదితమే. దీంతో అటు ప్రత్యక్ష, ఇటు పరోక్ష పన్నుల్ని ప్రజానీకం నుంచి సర్కారు పిండుకుంటున్నట్టవుతున్నది.

**రిఫండ్స్ విషయానికొస్తే..**

ఈ 11 ఏండ్లలో రిఫండ్స్ కూడా 474 శాతం పెరిగినట్టు కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు చెప్తున్నది. 2013-14లో రూ.83,008 కోట్లుగా ఉన్న రిఫండ్స్.. 2024-25లో రూ.4,76,743 కోట్లుగా ఉన్నట్టు తేలింది. 2014 నుంచి ఇప్పటిదాకా చూసినైట్టైతే ఐటీ రిటర్న్ దాఖలుచేసేవారు 133 శాతం పెరిగారు. 2024-25లో 8.89 కోట్లకుపైగా ట్యాక్స్‌పేయర్స్ ఆదాయ పన్ను (ఐటీ) రిటర్నులను దాఖలు చేశారు. 2013-14లో 3.8 కోట్లుగానే ఉన్నారు. కాగా, గత 2024-25 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 1 నుంచి జూలై 10 వరకు రిఫండ్స్ అనంతరం నికర ప్రత్యక్ష పన్నుల ఆదాయం రూ.73,893 కోట్లుగా ఉన్నది. ప్రస్తుత 2025-26 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 1 నుంచి జూలై 10దాకా రూ.1.02 లక్షల కోట్లుగా నమోదైంది. ప్రత్యక్ష పన్ను వసూళ్లు ఈసారి రూ.6.65 లక్షల కోట్లుగా, పోయినసారి రూ.6.44 లక్షల కోట్లుగా ఉన్నాయి. ఏడాది క్రిందటితో పోల్చితే 3.17 శాతం పెరిగాయి.

### ఇండియన్ విద్యార్థులకు గూగుల్ బంపరాఫర్..
## ఏడాది పాటు అడ్వాన్స్‌డ్ ఏఐ టూల్స్ ఫ్రీ..ఫ్రీ..!




గూగుల్ అడ్వాన్స్‌డ్ ఏఐ టూల్స్ ఏడాది పాటు ఉచితంగా వినియోగించుకునేందుకు భారతీయ విద్యార్థులకు అవకాశం కల్పిస్తోంది. దాదాపు రూ. 19,500 ధరకు లభించే ఈ ప్లాన్, హోంవర్క్, రైటింగ్, వీడియో జనరేషన్ టూల్స్ భారతీయ విద్యార్థులకు మాత్రం ఉచితంగానే యాక్సెస్ అందిస్తుంది. జెమినీ ఫర్ స్టూడెంట్స్ పేరిట.. హైదరాబాద్, జులై 17: ఇండియన్ విద్యార్థులకు గూగుల్ అదిరిపోయే గుడ్‌న్యూస్ చెప్పింది. గూగుల్ అడ్వాన్స్‌డ్ ఏఐ టూల్స్ ఏడాది పాటు ఉచితంగా వినియోగించుకునేందుకు అవకాశం కల్పిస్తోంది. దాదాపు రూ. 19,500 ధరకు లభించే ఈ ప్లాన్, హోంవర్క్, రైటింగ్, వీడియో జనరేషన్ టూల్స్ భారతీయ విద్యార్థులకు మాత్రం ఉచితంగానే యాక్సెస్ అందిస్తుంది. జెమినీ ఫర్ స్టూడెంట్స్ పేరిట ఈ అవకాశాన్ని అందిస్తుంది. 18 ఏళ్లు అంతకు పై వయసు కలిగిన విద్యార్థులు ఏడాది పాటు %+శీశీస్త్రశ్రీవ ూ× ్రాతీశీ% ప్లాన్ ఉచిత సబ్‌స్క్రిప్షన్‌ను పొందొచ్చుట. ఇందులో 2 టీబీ క్లౌడ్ స్టోరేజీ కూడా ఉచితంగా లభిస్తుంది. జెమినీ సేవలను ఉపయోగించుకోవడానికి విద్యార్థులు ముందుగా గూగుల్ ఆఫర్ పేజీ ద్వారా నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. నమోదుకు సెప్టెంబరు 15, 2025వ తేదీని చివరి తేదీగా గూగుల్ నిర్ణయించింది. ఒకసారి నమోదు చేసుకున్న తర్వాత గూగుల్లో పవర్‌ఫుల్ ఏఐ మోడల్ అయిన జెమినీ 2.5 ప్రోను ఉపయోగించుకోవచ్చు. సబ్‌స్క్రిప్షన్‌లో చేరిన తర్వాత జెమిని 2.5 ప్రో, దాని వీడియో జనరేషన్ మోడల్ అయిన 3 వంటి విస్తృత శ్రేణి ప్రీమియం ఫీచర్లు వినియోగించుకోవచ్చు. ఈ ప్లాన్‌లో డాక్స్, ఇతర యాప్‌లలో 2% క్లౌడ్ స్టోరేజ్, ఫీచర్లు కూడా ఉంటాయి. ఈ ప్లాన్‌లో చదువుకోవడానికి, రైటింగ్ రీసెర్చ్ ఉద్యోగానికి కావల్సిన టూల్స్ ఉన్నాయి. పరీక్షలు, హోంవర్కులు, వ్యాసరచన, కోడింగ్, ముఖాముఖీలకు అన్‌లిమిటెడ్ అకడమిక్స్ పోర్ట్ ఉపయోగపడుతుంది. హోంవర్క్ హెల్ప్ పరీక్ష తయారీ.. సహాయంతో 1500 పేజీల వరకు ఉన్న పాఠ్యపుస్తకాలను విశ్లేషించవచ్చు. స్టడీ సపోర్ట్.. పొడవైన పాఠ్యపుస్తకాలను (1500 పేజీల వరకు) విశ్లేషించవచ్చు. పరీక్షల సమయంలో దీని సహాయం పొందవచ్చు. చిత్తుప్రతులను రూపొందించడానికి, ఎస్సేలను మెరుగుపరచడానికి, ఆలోచనలను నిర్వహించడానికి ఉపయోగపడుతుంది వీడియో క్రియేషన్.. లోని 3 వ్యవస్థ ద్వారా టెక్ట్స్, ఇమేజ్‌లను చిన్న వీడియోలుగా మార్చవచ్చు. నోట్‌బుక్ ఎల్ఎమ్.. మరిన్ని ఆడియో, డాక్యుమెంట్ సారాంశాలతో మెరుగైన పరిశోధన అంశాలు తోడ్పడతాయి. జెమిని ఇంటిగ్రేషన్.. డాక్స్, షీట్‌లు ఇతర యాప్‌లలో ప్రత్యక్ష సపోర్ట్ ఉంటుంది. క్లౌడ్ స్టోరేజ్.. అసైన్‌మెంట్‌లు, ప్రాజెక్ట్‌లు, మీడియా ఫైల్‌లను నిల్వ చేయడానికి డ్రైవ్, ఫోటోలకు 2 టీజీ వరకు స్టోరేజ్ ఉంటుంది.

# వారణాసిలో రాముడు నిడివి ఎంతంటే?



దర్శకధీరుడు రాజమౌళి ప్రతి సినిమాలోనూ భారీ ఎమోషనల్ హై, ఊహకందని సర్ప్రైజ్ ఎలిమెంట్ ఉంటుంది. ప్రస్తుతం సూపర్ స్టార్ మహేష్ తో తెరకెక్కిస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం -వారణాసి-లోనూ అలాంటి ఒక భారీ సర్ప్రైజ్ ప్లాన్ చేసినట్లు తెలుస్తోంది. కథాంశంలో భాగంగా మహేష్ సుమారు 25 నిమిషాల పాటు శ్రీరాముడి గెటప్‌లో కనిపించనున్నారనే వార్త సినీ వర్గాల్లో చర్చకొచ్చింది. వారణాసి నేపథ్యంలో సాగే ఓ కీలక ఘట్టంలో మహేష్ ను దైవిక రూపంలో రాజమౌళి ఆవిష్క రిస్తున్నారు. చిన్నపాటి గ్లింప్స్ లా కాకుండా? ఏకంగా 25 నిమిషాల నిడివి గల ఒక భారీ ఎపిసోడ్‌ను రాజమౌళి డిజైన్ చేసినట్లు తెలుస్తోంది. ఇందులో మహేష్ రాముడిగా కనిపించడమే కాదు. తనదైన శైలిలో ఒక అత్యంత కీలకమైన యుద్ధ సన్నివేశంలో పాల్గొంటారని టాక్. రాజమౌళి మార్క్ గ్రాండియర్, మహేష్ ఇంటెన్సిటీ కలిస్తే వెండితెరపై ఆ దృశ్యం విజువల్ ఫీస్ట్‌లా ఉంటుం దనడంలో సందేహం లేదు. ఆధ్యాత్మిక నగరం వారణాసి ఈ ఎపిసోడ్‌కు పర్‌ఫెక్ట్ బ్యాక్‌డ్రాప్‌గా నిలవనుందిట. మహేష్ కు ఉన్న క్లాస్ అప్పీల్, రాజమౌళి ఇచ్చే మాస్ ఎలివేషన్ 25 నిమిషాల ఎపిసోడ్‌ను సినిమా మొత్తానికే హైలైట్‌గా మారుస్తాయని చెప్పొచ్చు. ప్రస్తుతం భారతీయ చిత్ర పరిశ్రమలో -రామాయణం- ,పౌరాణిక గాథలపై విపరీతమైన ఆదరణ పెరిగింది. రామాయణంలో రణబీర్ కపూర్ పూర్తి నిడివి రాముడి పాత్రలు చేస్తోన్న తరుణంలో రాజమౌళి ఓ అడ్వెంచర్ సినిమాలో మహేష్‌ను ఇలా చూపించడం అనేది వ్యూహాత్మకంగా కూడా ఎంతో కలిసొచ్చే అంశం. ఇది తెలుగు ప్రేక్షకులే కాదు దేశవ్యాప్తంగా ఉన్న ఆడియన్స్‌ను ఎమోషనల్‌గా కనెక్ట్ చేయడానికి జక్కన్న వేసిన మాస్టర్ ప్లాన్‌గా కనిపిస్తోంది. ఈ ఎపిసోడ్ కేవలం భక్తి కోణంలోనే కాకుండా కథానాయకుడి పాత్రలోని సాహసోపేతమైన కోణాన్ని ఎలివేట్ చేయడానికి ఉపయోగపడుతుందని తెలుస్తోంది. సామాన్యుడు సాహసిగా మారే క్రమంలో పురాణ పురుషుల స్ఫూర్తిని లేదా వారి లక్షణాలను పుణికిపుచ్చుకోవడం అనే అంశంపై రాజమౌళి దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. ఆ 25 నిమిషాల్లో మహేష్ నటన, బాడీ లాంగ్వేజ్ రాజమౌళి మేకింగ్ స్టైల్ అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలకు తగ్గట్టుగా ఉండబోతాయి? అనడంలో డౌట్ లేదు.అయితే చిత్ర యూనిట్ నుంచి దీనిపై ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. కానీ సోషల్ మీడియాలో వైరల్ అవుతోన్న తీరు చూస్తుంటే రాజమౌళి మరోసారి తన విజువల్ మాయాజాలంతో బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డులు సృష్టించడం ఖాయమనిపిస్తోంది.-వారణాసి- వీధులు, గంగా హారతి బ్యాక్‌డ్రాప్, రాముడిగా మహేష్ ఇవన్నీ కలిస్తే థియేటర్లలో ప్రేక్షకులకు పూనకాలు రావడం ఖాయం. మరి ఈ విజువల్ వండర్ వెండితెరపై ఎలా ఉండబోతుందో తెలియాలంటే మేకర్స్ ఇచ్చే అప్‌డేట్ వరకు వేచి చూడాల్సిందే.

# దళపతి విజయ్‌ని టార్గెట్ చేసింది ఎవరు?



తమిళనాడు రాజకీయాల్లోకి కొత్త రాజకీయా పార్టీ టీవీకెతో కోలీవుడ్ స్టార్ హీరో దళపతి విజయ్ అరంగేట్రం చేస్తున్న విషయం తెలిసిందే. పార్టీని ప్రకటించిన నాటి నుంచే క్షేత్ర స్థాయిలో పార్టీని బలోపేతం చేస్తూ కార్యకర్తలని తమిళనాడు ఎన్నికలకు సర్వం సిద్ధం చేస్తూ కార్యక్రమాలు చేయడం మొదలు పెట్టారు. ఇక్కడి నుంచే అసలు కథ మలుపులు తిరగడం మొదలైంది. పార్టీ జెండా నుంచి మొదలైన విజయ్ సమస్యల సమరం ఇంటి వరకు వెళ్లి బహిరంగ చర్చకు తెరలేపింది. కరూర్ తొక్కిసలాట విజయ్‌ని సీబీఐ గడప తొక్కేలా చేస్తే భార్య సంగీత విడాకుల వ్యవహారం దేశ వ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారింది. నామినేషన్‌తో పాటు అనేక సందర్భాల్లో విజయ్ వ్యక్తిగతంగా టార్గెట్ అవుతూ వస్తున్నాడు. త్రిషతో కలిసి చెన్నైలోని ఓ వివాహ వేడుకకు హాజరు కావడం, దానిపై విమర్శలు వెల్లువెత్తడంతో మరోసారి వార్తల్లో నిలిచాడు విజయ్. అంతకు ముందు -జన నాయగన్- రిలీజ్ చుట్టూ సెన్సార్ వివాదం తలెత్తడం, అది వారంలో సద్దుకుంటుంది అనుకుంటే మూడు నెలలకు పైనే సాగదీస్తూ ఇప్పటికీ రిలీజ్‌కు దారులు కనిపించకపోవడంతో ఆ సినిమా రిలీజ్ ఇప్పట్లో కష్టమని తేలిపోయింది. ఈ వివాదం, వ్యక్తిగత సమస్యలపై విజయ్ స్పందించలేదు. మౌనం పాటిస్తూ వచ్చాడు. అయితే ఇటీవల నామినేషన్ విషయంలో -ఎస్‌ఓపీ-ని ప్రత్యేకంగా తీసుకొచ్చి తనని ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేయడంతో ఎన్నికల ప్రచారంలో ఒక్కసారిగా విజయ్ బరస్ట్ అయ్యారు. -జన నాయగన్- సెన్సార్ వివాదం వెనక కుట్రకోణం ఉందని బాహాటంగానే వెల్లడించిన విజయ్ తాజాగా తనపై జరుగుతున్న ప్రచారం, తన వ్యక్తగత జీవితంలో మొదలైన సమస్యలపై తొలిసారి స్పందించారు. -జన నాయగన్- రిలీజ్‌ని ఆపింది ఎవరో తనకు తెలుసని చెప్పిన విజయ్ తనని రాజకీయాల్లోకి రాకుండా అడ్డుకోవాలని విశ్వప్రయత్నాలు చేస్తున్నారని సంచలన ఆరోపణలు చేశారు. తనని ఎన్నిరకరాలుగా ఇబ్బందులకు గురి చేసినా తనని ఏమీ చేయలేకపోయారని, వాటికి నేను భయపడకుండా ముందుకు సాగడంతో మరో సమస్యని తెరపైకి తీసుకొచ్చి తనని ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేశారని పరోక్షంగా తన భార్య సంగీత విడాకుల వ్యవహారం గురించి చెప్పుకొచ్చారు. అంటే విజయ్ మాటలని బట్టి చూస్తే సంగీతని కావాలనే విడాకుల నోటీసులు ఇవ్వాలని ఎవరో ఫోర్స్ చేశారా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. తన చుట్టూ ఎన్నిరకాల సమస్యలు సృష్టిస్తున్నా తాను ఏమాత్రం వెనకడుగు వేయకపోవడంతో తన చుట్టూ ఉన్న వాళ్లను ఉపయోగించుకుని ఎన్నడూ లేని విధంగా ఎన్నికలకు 30 రోజుల ముందు తన మీద ఆరోపణలు చేయించారంటూ విజయ్ విడాకులు వ్యవహారం వెనుక జరిగిన కుట్రని బయటపెట్టే ప్రయత్నం చేయడం అందరిని షాక్‌కు గురి చేస్తోంది. ఎన్నిరకాలుగా తనని ఇబ్బందులకు గురి చేసినా తాను ఆగనని, తనని ఎవరూ ఆపలేరని, జనం కోసం తాను ఎంత దూరమైనా వెళతారనని విజయ్ స్పష్టం చేయడంతో తమిళనాట కొత్త చర్చ మొదలైంది. విజయ్‌ని టార్గెట్ చేసింది ఎవరు? అధికార పార్టీనా? లేక కేంద్ర పార్టీనా? అనే చర్చ జరుగుతోంది?. విజయ్‌తో పొత్తుకు ప్రయత్నించిన పార్టీ దీని వెనక ఉందా? ..పార్టీ ప్రకటన చేసిన తరువాత జరిగిన సంఘటనల వెనుక అధికార పార్టీ వర్గాలు ఉన్నాయా? అని తమిళనాడులో చర్చ జరుగుతోంది.

# సోగ కాళ్ల సోయగానికి ఉక్కిరిబిక్కిరి



టాలీవుడ్ సెన్సేషన్ శ్రీలీల తనదైన అందం, అద్భుతమైన డాన్స్ .. నటనతో ఇప్పటికే భారీ ఫాలోయింగ్‌ను సంపాదించుకుంది. తాజాగా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఒక వీడియోలో ఈ బ్యూటీ తన సోగ కాళ్ల సొగసుతో అభిమానులను పరేషాన్ చేస్తోంది. శ్రీలీల షేర్ చేసిన ఈ -థై థండర్ షో- నెట్టింట మంటలు పుట్టిస్తోంది. ఈ కుర్రబ్యూటీ అందచందాలు చూసి నెటిజన్లు మతి చెడిపోతోందంటూ కామెంట్లతో హోరెత్తిస్తున్నారు. ఈ వీడియోలో శ్రీలీల వేసిన స్టెప్పులు, తన ఎక్స్‌ప్రెషన్స్ కుర్రకారుకు గిలిగింతలు పెడుతున్నాయి. ఈ వీడియోలో శ్రీలీల ధరించిన డ్రెస్ అత్యంత ప్రత్యేకంగా డిజైన్ చేసారు. పిక్కల పైకి తేలిపోయే పొట్టి మిడ్డీపై స్టైలిష్ క్రీమ్ కలర్ సూట్ ధరించి తాను మాత్రం ఇతరుల కంటే సంథింగ్ స్పెషల్ అనిపించుకుంది. ఎక్కడికో ప్రయాణం అవుతూ విమానాశ్రయ టెర్మినల్‌లో మాస్క్ పెట్టుకుని కనిపిస్తున్నా కానీ.. ఈ భామ గ్లామర్ ఏమాత్రం తగ్గలేదు. తెలుగమ్మాయి అలా నడిచి వెళుతుంటే ఆ పొట్టి మిడ్డీ ఇంకా పైపైకి తేలిపోతూ థై సొగసులను ఎలివేట్ చేస్తోంది. మొత్తానికి శ్రీలీల ఇచ్చిన ఈ గ్లామర్ ట్రీట్ అభిమానులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. శ్రీలీల ఫ్యాషన్ సెన్స్ చూస్తుంటే బాలీవుడ్ బ్యూటీలకు సైతం మతి చెడటం ఖాయంగా కనిపిస్తోంది. ముఖ్యంగా బీ-టౌన్‌లోని జెన్ జెడ్ నటవారసురాళ్లు కుళ్లుకునే రేంజులో ఈ తెలుగమ్మాయి తనను తాను సిద్ధం చేసుకుంటోంది. ఈ భామ ఎంపిక చేసుకుంటున్న డిజైనర్ లుక్స్ .. క్యారీ చేస్తున్న విధానం ఫ్యాన్స్‌ను కిల్ చేస్తున్నాయి. కేవలం క్యూట్ లుక్స్‌కే పరిమితం కాకుండా.. ఇలాంటి బోల్డ్, స్టైలిష్ అప్పియరెన్స్‌తో తను గ్లోబల్ రేంజ్ బ్యూటీ అని నిరూపించుకుంటోంది. శ్రీలీల ఇటీవల వరుస చిత్రాలతో ప్రేక్షకులను అలరించింది. మహేష్ బాబు సరసన నటించిన -గుంటూరు కారం- చిత్రంతో పాటు -ఆదికేశవ-, -ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్-, -స్కంద-, -భగవంత్ కేసరి- వంటి సినిమాల్లో నటించింది. ఈ చిత్రాల్లోని పాటల్లో శ్రీలీల డ్యాన్స్ స్టెప్పులు ఇప్పటికీ సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతూనే ఉన్నాయి. తన ప్రతిభతో తక్కువ కాలంలోనే అగ్ర హీరోల సరసన అవకాశాలు దక్కించుకుని టాలీవుడ్ -మోస్ట్ వాంటెడ్- హీరోయిన్‌గా ఎదిగింది. శ్రీలీల తదుపరి చిత్రాల వివరాల్లోకి వెళితే.. ఇటీవల -ఉస్తాద్ భగత్‌సింగ్- విడుదలైంది. తదుపరి కొన్ని భారీ చిత్రాలు చర్చల దశలో ఉన్నాయి. తన అందం, అభినయం.. అలుపెరగని ఎనర్జీతో శ్రీలీల మునుముందు మరిన్ని బ్లాక్ బస్టర్ విజయాలను తన ఖాతాలో వేసుకోవడానికి సిద్ధమవుతోంది.

# కొత్త నిర్మాతలకు బిగ్ సపోర్ట్.. అల్లు అరవింద్ స్ట్రాటజీ ఏంటి?



టాలీవుడ్ ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ మరోసారి తన స్ట్రాటజీస్ తో చర్చనీయాంశంగా మారారు. పరిశ్రమలో కొత్త నిర్మాతలను ప్రోత్సహించే దిశగా ఆయన తీసుకుంటున్న నిర్ణయాలు ఇప్పుడు సినీ వర్గాల్లో ఆసక్తికరంగా మారాయి. ముఖ్యంగా సినిమా నిర్మాణంలోకి రావాలనుకునే వారికి ఆర్థిక సాయం అందిస్తూ, వారిని నిర్మాతలుగా నిలబెట్టే ప్రయత్నం చేస్తున్నట్లు సమాచారం. సమాచారం ప్రకారం, అల్లు అరవింద్ చిన్న మొత్తంలో వడ్డీతో డబ్బులు అప్పుగా ఇస్తూ, ఆ ప్రాజెక్టులను తన డిస్ట్రిబ్యూషన్ నెట్ వర్క్ ద్వారా విడుదల చేసేలా ప్లాన్ చేస్తున్నారని తెలుస్తోంది. ఆ విధానం వల్ల కొత్తగా రంగంలోకి వచ్చే వారికి పెద్ద రిస్క్ లేకుండా నిర్మాతలుగా ఎదగడానికి అవకాశం లభిస్తుంది. అదే సమయంలో ఆయనకు కూడా డిస్ట్రిబ్యూషన్ స్థాయిలో లాభాలు వచ్చేలా వ్యూహం అమలు చేస్తున్నారని వినికిడి. ప్రత్యేకంగా ఆహా ఓటీటీతో అనుబంధం ఉన్న కొంతమందిని నిర్మాతలుగా మార్చే ప్రయత్నం జరుగుతోందని టాక్ వినిపిస్తోంది. ఆహా సంస్థకు చెందిన ఇద్దరు కీలక వ్యక్తులు కలిసి ఒక కొత్త సినిమాను నిర్మించబోతున్నారని సమాచారం. ఆ ప్రాజెక్ట్ కు కూడా అల్లు అరవింద్ ఆర్థికంగా మద్దతు ఇస్తున్నారని తెలుస్తోంది. ఇదిలా ఉండగా, అజిత్ ఠాకూర్- బీవీఎస్ రవి వంటి వారికి కూడా ఆయన పెట్టుబడులు అందించారని వినికిడి. వీరిద్దరూ కలిసి నటుడు అల్లరి నరేష్ తో ఓ రీమేక్ సినిమా నిర్మించబోతున్నట్టు సమాచారం. ఇది వారి తొలి నిర్మాణ ప్రయోగంగా భావిస్తున్నారు. కొత్తగా నిర్మాతలుగా ఎదగాలని భావించే వారికి అల్లు అరవింద్ చేస్తున్న సహాయం ఇండస్ట్రీలో ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఇప్పటికే గతంలో కూడా అల్లు అరవింద్ ఇదే తరహాలో బన్నీ వాస్, ధీరజ్ మొగలినేని లాంటి వారికి ఆర్థిక సహాయం అందించి నిర్మాతలుగా నిలబెట్టారు. అయితే ఒకప్పుడు బలంగా ఉన్న గీతా2 బ్యానర్ ప్రభావం ప్రస్తుతం కొంత తగ్గిందనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. అయినప్పటికీ కొత్త నిర్మాతలను ప్రోత్సహించే తన ప్రయత్నాలు మాత్రం ఆయన కొనసాగిస్తున్నట్టు తెలుస్తోంది. మొత్తంగా చూస్తే, అల్లు అరవింద్ తీసుకుంటున్న ఆ కొత్త వ్యూహం టాలీవుడ్ లో నిర్మాతల సంఖ్య పెరగడానికి దోహదపడుతుందనే సోషల్ మీడియాలో అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఏదేమైనా కొత్త నిర్మాతలకు అల్లు అరవింద్ అవకాశాలు కల్పించడం ద్వారా సినిమా రంగంలో పోటీ పెరిగే అవకాశం ఉందని కొందరు భావిస్తుంటే, మరికొందరు ఇది పరిశ్రమకు కొత్త ఊపు తీసుకురావచ్చని అంటున్నారు. చిన్న బడ్జెట్ సినిమాలకు ఇది మంచి అవకాశం కల్పిస్తుందనే అభిప్రాయం కూడా ఉంది. ఇక అల్లు అర్జున్ స్ట్రాటజీ ఎంతవరకు విజయవంతమవుతుందో, కొత్త నిర్మాతలు ఎంతవరకు స్థిరపడతారో వేచి చూడాలి.

# ‘రామాయణ్’ విమర్శలపై కపూర్లు.. ఖాన్లు మౌనం

రణబీర్ కపూర్ శ్రీరాముడిగా నటిస్తోన్న ఈ సినిమా గ్లింప్స్ విడుదలైనప్పటి నుండి సోషల్ మీడియాలో మిశ్రమ స్పందన వ్యాక్తమవుతోంది.

బాలీవుడ్‌లో అత్యంత చర్చనీయాంశంగా మారిన ప్రాజెక్ట్ -రామాయణ్-. రణబీర్ కపూర్ శ్రీరాముడిగా నటిస్తోన్న ఈ సినిమా గ్లింప్స్ విడుదలైనప్పటి నుండి సోషల్ మీడియాలో మిశ్రమ స్పందన వ్యాక్తమవుతోంది. ముఖ్యంగా విజువల్ ఎఫెక్ట్స్ నాణ్యతపై నెటిజన్లు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ నేపథ్యంలో బాలీవుడ్ గ్రీక్ గాడ్ హృతిక్ రోషన్ మేకర్స్‌కు అండగా నిలవడం ప్రాధాన్యత సంతరించుకుంది. సినిమాను పూర్తిగా చూడకుండానే కేవలం ఒక చిన్న గ్లింప్స్ ఆధారంగా గ్రాఫిక్స్ మీద కామెంట్స్ చేయడం సరికాదని హితవు పలికారు. విజువల్ ఎఫెక్ట్స్ అనేవి ఆయా కథల టోన్‌కు అనుగుణంగా ఉంటాయని స్పష్టం చేశారు. అయితే ఈ విషయంలో హృతిక్ మినహా ఇతర అగ్రశ్రేణి తారలైన కపూర్లు , ఖాన్లు మాత్రం మౌనం వహించడం చర్చకు దారి తీస్తోంది. సాధారణంగా పరిశ్రమలో ఒక భారీ ప్రాజెక్ట్ విమర్శలను ఎదుర్కొంటున్నప్పుడు తోటి నటులు , అగ్ర హీరోలు స్పందించి మద్దతు తెలపడం జరుగుతుంటుంది. కానీ రణబీర్ సినిమా విషయంలో కపూర్ కుటుంబానికి చెందిన వారు గానీ, పరిశ్రమను శాసించే ఖాన్ త్రయం గానీ ఎలాంటి ప్రకటన చేయకపోవడం గమనార్హం. ఈ సైలెన్స్ వెనుక ఉన్న కారణాలు ఏమై ఉంటాయా? అని బాలీవుడ్ వర్గాలు సహా మిగతా పరిశ్రమల్లో చర్చకొస్తుంది. ఇలాంటి పరిస్థితి కేవలం -రామాయణ్- విషయంలోనే కాదు. ఇటీవల విడుదలైన రణవీర్ సింగ్ -ధురందర్- విషయంలోనూ కనిపించింది. ధురంధర్ 2- సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు రాబడుతున్నప్పటికీ చాలా మంది స్టార్ హీరోలు ఆ సినిమా గురించి మాట్లాడటానికి ఆసక్తి చూపలేదు. మిగతా పరిశ్రమల్లో రణవీర్ సింగ్ పనితనంపై చర్చ జరిగినా? హిందీ పరిశ్రమలో మత్రం అదెక్కడా కనిపించలేదు. బాలీవుడ్‌లో హీరోల మధ్య అంతర్గతంగా ఉన్న పోటీ ఈగో వార్స్ దీనికి కారణం కావచ్చన్నది కొందరి అభిప్రాయం. ఒక హీరో సినిమా సంచలనం సృష్టిస్తున్నప్పుడు లేదా విమర్శల పాలవుతున్నప్పుడు మిగతా వారు అంటీముట్టనట్టుగా ఉండటం సంప్రదాయంగా మారుతోందా అనే సందేహాలు లేకపోలేదు. రామాయణ్- లాంటి పౌరాణిక చిత్రాలు కేవలం ఒక నటుడికి లేదా ఒక చిత్ర యూనిట్‌కు సంబంధించినవి కావు. అవి భారతీయ సినిమా స్థాయిని ప్రపంచ దేశాలకు చాటి చెప్పే ప్రయత్నాలు. అటువంటి ప్రాజెక్టులపై విమర్శలు వచ్చినప్పుడు పరిశ్రమ మొత్తం ఏకతాటిపై నిలబడి మద్దతు ఇవ్వాల్సిన అవసరం ఉంది. హృతిక్ రోషన్ తన స్పందన ద్వారా అదే విషయాన్ని గుర్తు చేశారు. విజువల్ ఎఫెక్ట్స్ , టెక్నికల్ అంశాలపై ఫైనల్ ప్రోడక్ట్ చూసాకే నిర్ణయానికి రావడం సమంజసమని ఆయన అభిప్రాయపడ్డారు. అల్లు అరవింద్ స్ట్రాటజీ ఏంటి? మరోవైపు ఈ మౌనం వెనుక వ్యూహాత్మక కారణాలు కూడా ఉండొచ్చు అనే అనుమానాలున్నాయి. వివాదాలకు దూరంగా ఉండటమో లేదా తమ తదుపరి సినిమాలపై దృష్టి పెట్టడమో కావచ్చు. కానీ రణబీర్ కపూర్ వంటి అగ్ర నటుడు ఒక పవిత్రమైన పాత్రను పోషిస్తున్నప్పుడు నైతిక మద్దతు ఇవ్వకపోవడం అభిమానులను ఆశ్చర్యానికి గురి చేస్తోంది. దక్షిణాదిలో ఒక పెద్ద సినిమా వస్తున్నప్పుడు హీరోలందరూ సోషల్ మీడియా వేదికగా ఒకరినొకరు ప్రోత్సహించుకోవడం చూస్తుంటాం. బాలీవుడ్‌లో అటువంటి వాతావరణం తగ్గిపోతుందా అనే చర్చ తాజాగా మొదలైంది. హృతిక్ రోషన్ మద్దతు -రామాయణ్- మేకర్స్‌కు కొంత ఊరటనిచ్చినప్పటికీ మిగతా స్టార్ల నిశ్శబ్దం మాత్రం అనేక ప్రశ్నలను మిగిలిస్తోంది. కేవలం మాటలతో కాకుండా? చేతలతో పరిశ్రమలోని ఐకమత్యాన్ని చాటాల్సిన సమయం ఇది. భవిష్యత్తులో కపూర్లు, ఖాన్లు తమ మౌనాన్ని వీడి భారీ ప్రాజెక్టుపై స్పందిస్తారో లేదో చూడాలి.

# ‘రాకా’ టైటిల్ వెనుక అసలు అర్థం ఇదేనా?.. అల్లు అర్జున్ కొత్త లుక్‌పై జోరుగా చర్చ!

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా తెరకెక్కుతున్న తాజా చిత్రానికి ‘రాకా’ అనే టైటిల్‌ను ఖరారు చేశారు. కోలీవుడ్ స్టార్ దర్శకుడు అట్లీ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. అల్లు అర్జున్ కెరీర్‌లో ఇది 22వ చిత్రం కావడం విశేషం. షారూఖ్ ఖాన్‌తో ‘జవాన్’ తీసాక అట్లీతో కలిసి బన్నీ చేస్తున్న ప్రాజెక్ట్ కావడంతో ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ‘రాకా’ అనే పదం వినగానే చాలా మందికి కొత్తగా అనిపిస్తోంది. సాధారణంగా ఫినిష్ (ఖీఱఅఅఱంష్ట్ర) భాషలో ‘రాకా’ అంటే ‘రా’ లేదా ‘బ్రూటల్’ అనే అర్థం వస్తుంది. అంటే ఎలాంటి మెరుగు లేకుండా, అసలు స్వరూపంలో ఉండే శక్తిని సూచించే పదంగా దీనిని భావిస్తున్నారు. ఈ నేపథ్యాన్ని బట్టి సినిమాలో హీరో పాత్ర చాలా రఫ్, పవర్‌ఫుల్‌గా ఉండే అవకాశముందని సినీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్‌లో అల్లు అర్జున్ పూర్తిగా భిన్నమైన గెటప్‌లో కనిపించాడు. నుదిటిపై గాయాలు, కళ్లలో ఆగ్రహం, గుండు తల, నెరిసిన గడ్డంతో బన్నీ యుద్ధంలో గాయపడిన యోధుడిలా కనిపించాడు. తోడేలు ఆకారంలో చూపించిన విజువల్ ఎలిమెంట్ మరింత ఆసక్తిని రేకెత్తిస్తోంది. ముఖ్యంగా హిందీ కామిక్స్‌లో ‘చాచా చౌదరి’ కథల్లో కనిపించే ‘రాకా’ అనే డెకాయిట్ పాత్రకు ప్రత్యేక గుర్తింపు ఉంది. ఆయుర్వేద ఔషధం వల్ల చిరంజీవిగా మారే ఆ పాత్రతో పోల్చుతూ, ఈ సినిమాలో కూడా అల్లు అర్జున్ పాత్రకు అలాంటి ఇమ్మోర్టల్ ఎలిమెంట్ ఉండొచ్చని కొందరు ఊహిస్తున్నారు. హాలీవుడ్‌లోని శ-వీవఅ సిరీస్ చూసిన వారికి వోల్ఫ్ మ్యాన్ కాన్సెప్ట్ పరిచయమే. అలాగే విక్రమ్ నటించిన × సినిమాలో కూడా ఇలాంటి లుక్ కనిపించింది. ఇప్పుడు ‘రాకా’ పోస్టర్‌లో బన్నీని చూస్తే మనిషి నుంచి తోడేలుగా మారే కాన్సెప్ట్ ఉండొచ్చనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ మార్పు వెనుక ఉన్న కారణం, కథలోని మలుపులు సినిమాకు ప్రధాన ఆకర్షణగా మారే అవకాశం ఉంది. హిందీ క్లాసిక్ చిత్రం ‘జిస్ దేశ్ మే గంగా బెహతి హై’లో విలన్ పేరు కూడా ‘రాకా’నే. అందువల్ల హిందీ ప్రేక్షకులకు ఈ పేరు కొత్తది కాదు. కానీ తెలుగు ప్రేక్షకులకు మాత్రం ఈ టైటిల్ కొత్తగా అనిపిస్తోంది. ఏదేమైన ‘రాకా’ అనే టైటిల్ చుట్టూ ఇప్పటికే ఆసక్తికర చర్చ మొదలైంది. బన్నీ లుక్, అట్లీ దర్శకత్వం, భారీ బడ్జెట్ అన్నీ కలిసి ఈ సినిమాను మరో స్థాయికి తీసుకెళ్లే సూచనలు కనిపిస్తున్నాయి. ఈ కథలో ‘రాకా’ అనే పేరు వెనుక ఉన్న అసలు రహస్యం ఏమిటో తెలుసుకోవాలంటే సినిమా విడుదల వరకు వేచి చూడాల్సిందే.



Editor, Printed, Published and Owned by“MASAPOGU ESWARAIAH ,“H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2“Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559